www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 07 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 158 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం



- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్6 వెలుతురు :**
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్వీట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల 2 లో..

## ఢిల్లీలో పరిస్థితి దారుణం

- రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత

**న్యూఢిల్లీ,నవంబర్ 6 వెలుతురు:**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు



2 లో..

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి



- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

**హైదరాబాద్,నవంబర్6 వెలుతురు:**
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. 2 లో..

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటీ సిఎం భట్టి



2 లో..

# ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం

- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

**హైదరాబాద్,నవంబర్6 వెలుతురు:**
ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ 2 లో..

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం



2 లో..

**హైదరాబాద్,నవంబర్6 వెలుతురు:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరువాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

**న్యూయార్క్,నవంబర్6 వెలుతురు:**
అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా





ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా 2 లో..

## కాంగ్రెస్‌లో కాక రేపుతున్న తీన్మార్ మల్లన్న శైలి

- మల్లన్న వెనక బిజెపి నేత బండి హస్తం
- గుర్రుమంటున్న కాంగ్రెస్ ముఖ్యనేతలు

**హైదరాబాద్,నవంబర్6 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యవహార శైలితోపాటు ఆయన చేస్తున్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. ఆయన చేస్తున్న వ్యాఖ్యలపై పలువురు కీలక నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మల్లన్న వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని వారు ఆరోపించారు. తెలంగాణలోని పలువురు బీజేపీ పెద్దలు తీన్మార్ మల్లన్న వెనుకు ఉండి ఈ కథ నడిపిస్తున్నారని వారు



ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేష్ల చైర్మన్లు బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న వెనుక 2 లో..

## మద్దెల చెరువు సూరి హత్య కేసు

- జీవిత ఖైదీ భాను కిరణ్‌కు బెయిల్
- చెంచల్‌గూడ జైలునుంచి విడుదల



**హైదరాబాద్,నవంబర్6 వెలుతురు:**
మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యాడు. దాదాపు 12 ఏళ్ల తర్వాత భానుకిరణ్ చంచల్‌గూడా జైలు నుంచి విడుదలై 2 లో..



## ఉపాధ్యక్ష అభ్యర్థి వాన్స్ తెలుగు సంతతి అల్లుడు

- భార్య ఉష తెలుగు సంతతి మహిళ
- ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం
- ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస

## మహారాష్ట్రలోని వరద అసెంబ్లీ బిజెపి అభ్యర్థి గారి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**మహారాష్ట్ర వెలుతురు నవంబర్ 06:**
బుధవారం రోజున మహారాష్ట్రలోని వరద అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారితో కలిసి ప్రచారంలో పాల్గొనడం జరిగింది పాల్గొన్న వారిలో అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం పార్లమెంట్ కన్వీనర్ మయూర్ చంద్ర, సన్నీ సాయి తేజ, అశోక్ రెడ్డి, ఆదిత్య కాందేశ్వర్, నాంపల్లి రాజు, గణేష్ పటేల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



2 లో..

## డోనాల్డ్ ట్రంప్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

ఇరు దేశాల మధ్యసంబధాలు బలపడాలని ఆకాంక్ష



2 లో..

## అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

మర్యాదపూర్వకంగా కలిశామని వెల్లడి



2 లో..

## ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఓకే

- ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- వెయ్యికోట్లు పెట్టుబడులు లక్ష్యంగా పాలసీ
- అమరావతి పరిధిపెంచుతూ కేబినేట్ ఆమోదం
- వివరాలు వెల్లడించిన మంత్రిపార్థసారథి

**అమరావతి, నవంబర్6 వెలుతురు:**
ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఏపీ జీఎస్టీ 2024 చట్ట సవరణ, 2014 – 18 మధ్య నీరు, చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గం తీసుకున్ననిర్ణయాలను మంత్రికొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ – 1982 చట్టం ఉపసంహరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భూకబ్జాదారులపై కేసులు



12 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

(మొదటి పేజీ తరువాయి..)

ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమొక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

**- ఉపాధ్యక్ష అభ్యర్థి వాన్స్ తెలుగు సంతతి అల్లుడు**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్‌ను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందినవారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. నిరుటి వరకు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీనితో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు. 90 ఏళ్ల వయస్సులోను విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్ని సంవత్సరాల క్రితం కాలం చేశారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తే ఉషా చిలుకూరి. ఉష తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని, ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిసిన తరువాత పలువురు ఫోన్ చేసి అభినందించినట్లు శాంతమ్మ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

## ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్రకు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేదు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ల బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మద్దెల చెరువు సూరి హత్య కేసు

(మొదటి పేజీ తరువాయి..)

బయటకు వచ్చాడు. సూరి హత్య కేసులో 12 ఏళ్ల పాటు జైలులో ఉన్న భానుకు ఇటీవల న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. సీఐడీ ఆమ్స్ ఆక్ట్ కేసులో నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సూరి మర్డర్ కేసులో న్యాయస్థానం జీవిత ఖైదు విధించగా.. 12 సంవత్సరాలు గా భానుకిరణ్ చంచల్ గూడ జైలులోనే ఉంటున్నారు. గత 12 ఏళ్లుగా జైలులోనే ఉన్నానని తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా భాను కిరణ్ సుప్రీం కోర్టు, హైకోర్టును ఆశ్రయించాడు. అయితే బెయిల్‌పై స్థానిక కోర్టులో తేల్చుకోవాలని సుప్రీం న్యాయస్థానం తెలిపింది. ఈనెల 11న ఈ కేసు కూడా విచారణకు రానుంది. 2011 సంవత్సరంలో జరిగిన మద్దెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2018 డిసెంబర్‌లో ఆయనకు నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేసింది. 2011 జనవరి 4న మద్దెల చెరువు సూరిని హత్య చేశాడు. అప్పట్లో ఈ వార్త పెను సంచలనంగా మారింది. దివంగత నేత, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి నిందితుడు. జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని భాను కిరణ్ కాల్చిచంపాడు. పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు. తన కుటుంబంలో ఉన్న అందరినీ హత్య చేశాడనే కోపంతో పరిటాల రవిని 2005లో సూరి కాల్చి చంపాడు. ఆపై పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఇక పరిటాల రవిని హత్య చేసిన కేసులో జైలు జీవితం గడిపి బెయిల్ మీద బయటకు వచ్చిన సూరిని 2011 జనవరి 4న భాను కిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు 2018లో భాను కిరణ్‌కు జీవిత ఖైదు విధించింది. దీంతో అప్పటి నుంచి భాను కిరణ్ చంచల్‌గూడ జైలులోనే ఉన్నాడు.

(మొదటి పేజీ తరువాయి..)

## ఢిల్లీలో పరిస్థితి దారుణం

కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

న్యూఢిల్లీ,నవంబర్6 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హస్తిన చేరుకున్నారు. తొలిసారి ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి అమిత్ షాతో సమావేశమయ్యారు. దాదాపు 15 నిమిషాల పాటు అమిత్ షాతో పవన్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు పవన్ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షాతో మర్యాదపూర్వకంగానే సమావేశమవు తున్నామని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ ఢిల్లీ పెద్దలను కలవలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగానే సమావేశమవుతున్నామని పవన్ వెల్లడించారు. ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మరింత బాధ్యతగా ఉంటామన్నారు. అప్పుడైనా ఇప్పుడైనా బాధ్యతతోనే పర్యటనలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### డొనాల్డ్ ట్రంప్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి,నవంబర్6 : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే పక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదటి పదవీ కాలంలో ఇండో-యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోదీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.

## కాంగ్రెస్‌లో కాక రేపుతున్న తీన్మార్ మల్లన్న శైలి

ఎవరున్నారో తమకు తెలుసునన్నారు. కొందరితో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీకి మల్లన్న అన్యాయం చేస్తున్నాడని వారు మండిపడ్డారు. ఏదో ఆశించి అది కాకపోయే సరికి మల్లన్న ఇదంతా చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల గురించి మాట్లాడడానికి మల్లన్న ఎవరని వారు ప్రశ్నించారు. మల్లన్న తమకు నాయకుడు కావాలని ప్రయత్నం చేస్తున్నాడంటూ అతడిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా మైలేజ్ కోసమే మల్లన్న ఈ విధంగా చేస్తున్నాడని పేర్కొన్నారు. మల్లన్న బీసీలకు నాయకుడు కాదని వారు స్పష్టం చేశారు. బీసీలకు అన్యాయం జరిగితే తాము ఊరుకుంటామా అని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రశ్నించారు. సరైన సమయంలో మల్లన్నపై చర్యలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. మీరు మాట్లాడేది తప్పు అంటూ తీన్మార్ మల్లన్నకు ఈ సందర్భంగా వారు హితవు పలికారు. ఈ తరహా వ్యాఖ్యలు మానుకోకుంటే.. మల్లన్నను బీసీలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. రాజ్యాధికారంలో వాటా కోసం తాము సైతం కొట్లాడుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. మిర్యాలగూడలో బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని మంత్రులను లక్ష్యంగా చేసుకుని ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ క్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అన్ని కోట్ల రూపాయిల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. అలాగే రాష్ట్రానికి ఓసీ సీఎం రేవంత్ రెడ్డి.. అదే విధంగా మిర్యాలగూడకు ఓసీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఇదే ఆఖరంటూ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అందుకు

## ఇఫీ-2024- 'ఫిలిమ్ బజార్ వ్యూయింగ్ రూమ్' లో 208 చిత్రాల ప్రదర్శన




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**
ఈ నెల 20వ తేదీ నుంచీ 28 వరకూ జరగబోయే 55వ అంతర్జాతీయ ఫిలిమ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల కోసం గోవా ముస్తాబవుతోంది. ఇదే సమయంలో 20–24 తేదీల మధ్య జరిగే 18వ ఫిల్మ్ బజార్ వేదికగా పరిశ్రమకు చెందిన దర్శకులూ, తదితర నిపుణులకు తమ సృజనాత్మతకతను ప్రదర్శించే అవకాశాన్నీ, పరస్పర సహకారం ద్వారా ప్రాజెక్టుల్లో పాల్గొనే అవకాశాన్నీ కల్పిస్తోంది. మారియట్ రిసార్ట్ లో ఏర్పాటు చేసిన 'వ్యూయింగ్ రూమ్' (ప్రదర్శన మందిరం) లో ప్రదర్శన నిమిత్తం భారత్, దక్షిణాసియా ప్రాంతాలకు చెందిన అత్యుత్తమ చిత్రాల ఎంపిక పూర్తయ్యింది. చిత్రాల పెట్టుబడి, పంపిణీల కోసం అనేక దర్శక నిర్మాతలు సందర్శించే ఈ మందిరంలో... అటు తయారీ పూర్తయిన చిత్రాలతో పాటూ నిర్మాణాంతర పనుల్లో ఉన్న సినిమాలను కూడా ప్రదర్శిస్తారు. ఈ వేదిక ద్వారా దర్శకులకు ప్రపంచం నలుమూలల నుంచీ వచ్చే ఫిలిమ్ నిర్వాహకులు, పంపిణీదార్లు, విక్రేతలు, పెట్టుబడిదార్లను కలుసుకునే అవకాశం లభిస్తుంది. 'వ్యూయింగ్ రూమ్' నవంబర్ 21 నుంచీ 24 వరకూ అందుబాటులో ఉంటుంది. ఈ ఏటి ప్రదర్శన కోసం 'వ్యూయింగ్ రూమ్' గ్రంథాలయం 208 చిత్రాలతో సిద్ధంగా ఉంది. 30–70 నిమిషాల నిడివి గల సినిమాలను మిడ్- లెంగ్త్ ఫిలిమ్స్ గానూ, 30 నిమిషాల కన్నా తక్కువ ప్రదర్శన సమయం గల సినిమాలను లఘు చిత్రాలగానూ వర్గీకరించారు. 145 ఫీచర్ ఫిలిమ్ లూ, 23 మిడ్–లెంగ్త్ సినిమాలూ, 30 లఘు చిత్రాలూ సినీ అభిమానులను అలరించనున్నాయి. ఇక ఫీచర్ ఫిలిమ్స్, మిడ్–లెంగ్త్ విభాగాల్లో ప్రదర్శించే సినిమాల్లో 'ఎన్ఎఫ్డీసీ' (జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ) నిర్మించిన, సహనిర్మాతగా వ్యవహరించిన 12 చిత్రాలు సహా, 'ఎన్ఎఫ్డీసీ'–'ఎన్ఎఫ్ఏఐ' భద్రపరిచిన 'ఆర్కైవ్స్' నిధి నుంచీ పునరుద్ధరించిన 10 క్లాసిక్ చిత్రాలను కూడా ప్రదర్శిస్తారన్న వార్త సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## కులగణన కుటుంబ సర్వే విజయవంతం కావాలని జోగులంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ నేత లింగంగౌడ్

**జోగులాంబ గద్వాల వెలుతురు నవంబర్ 06:**



బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ కులగణనన సర్వే ఎలాంటి ఆటంకాలు జరగకుండా విజయవంతం కావాలని జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీల లెక్కలు తేలితేనే బీసీలకు రావాల్సినటువంటి వాటా, హక్కులు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు అనేకమైనటువంటి రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే అవకాశమున్నదని అందుకు బీసీల కోట కావాలంటే బీసీల డేటా అవసరమని ఎన్నోసార్లు న్యాయపరంగా కోర్టులు నివేదించిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా కులగణనను చేపట్టాలని దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమం చేపట్టిన ఆందోళన భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణనను చేపట్టినందువల్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ కుటుంబ సర్వేను సమగ్రంగా స్పష్టంగా లెక్కించాలని కోరారు. బీసీలకు అద్భుతమైన ఫలితాలు అందించే విధంగా ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ ఔదార్యం





( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 6:**
కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ వద్ద రాజీవ్ రహదారి పై ఆటో ను వెనకనుండి బైక్ ఢీకొట్టింది. ఆటో లో వెనుక కూర్చున్న మహిళలతో పాటు బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాదాన్ని గ్రహించి కాన్వాయ్ ఆపి క్షతగాత్రుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే కాన్వాయ్ లో ఉన్న పోలీస్ వాహనంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. దీంతో మంత్రి ప్రభాకర్ ను ప్రజలు అభినందిస్తున్నారు.

## సిఎం ను కలిసిన కాసాని జ్ఞానేశ్వర్



**వెలుతురు, హైదరాబాద్, నవంబర్ 6:**
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బుధ వారం నాడు కుటుంబ సమేతంగా కలిశారు. తమ కుమారుడు సాయి రాజేంద్రప్రసాద్ వివాహా వేడుకలో పాల్గొనాల్సిందిగా కాసాని దంపతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందించారు.

# ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల కోట్ల రూపాయల కుంబకోణం..!

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఐఎన్టియుసి ఫెడరేషన్**

**ఏజెన్సీలపై చర్యలకై ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం**

**ఏజెన్సీ ల నిర్వాకం అంతాఇంతాకాదు...!**

**ఒక్కో ఉద్యోగితో వెయ్యి నుండి రెండు వేలు వసూలు..!**

**ఇందులో ఉన్నతాధికారుల పాత్ర సైతం ఉన్నట్టుగా అనుమానం...!**

**రెన్యూవల్ చేయని ఏజెన్సీలను ఎందుకు కొనసాగిస్తున్నారు...?**

**ప్రభుత్వం ఇచ్చినా ఎందుకు ఉద్యోగులకు జీతాలు వెయ్యరు...?**





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06, 2024:**
ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్రతుకు చిత్రం మహాభారతపు తెల్లఏనుగు కదలా ఉంది. ప్రతి ప్రభుత్వ విభాగంలో వీరి నియామకం ఖచ్చితంగా ఉంటుంది. ఎందుకంటే వీరి ద్వారా ప్రభుత్వం పలు మార్గాలలో పనుల భారం చక్కదిద్దెందుకు ఉపయోగ పడుతుంది. అలాగే ఈ విధానం ద్వారా ఒక్క ప్రభుత్వ ఉద్యోగి జీతంతో దాదాపుగా నలుగురు ఉద్యోగులు పనిచేస్తారు. అదేవిధంగా ఏ క్షణమైనా ఉద్యోగం పోతుంది అనే భయ భక్తులతో వీరు విధి నిర్వహణలో నిమగ్నం అవుతారని కూడా పలు సర్వేల్లో వెల్లడి అయ్యింది. అయితే అసలైన చిక్కు గత ప్రభుత్వం నిర్వాకంతో వెలుగు చూసిన పరిస్థితి చూస్తే ఔరా అనవలసిందే. ఎందుకంటే ఒక జిల్లాకు ఒక ప్రభుత్వ విభాగానికి ఒకే ఏజెన్సీ ఉంటే కొంత వరకు బావుండేది. కానీ జిల్లాలను చించి చెండాడినట్టుగా ఒక్కో జిల్లాలో పదుల సంఖ్యలో ఏజెన్సీలను సృష్టించి కోట్ల రూపాయల కుంబకోణానికి తెరలేపిన పరిస్థితి చూస్తే మాటలు రావు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్రతుకులతో గత ప్రభుత్వ పెద్దలు ఆడుకున్న అంశాలు మామూలుగా లేవు. ఎందుకంటే ఈ ఏజెన్సీలు కూడా వారి వారి ముఖ్య అనుచరులకు కట్టబెట్టి ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకొని జీతాలు ఇవ్వకుండా వారిని బెదిరింపులకు పాల్పడ్డ విధానంలో అనేకులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారంటే అర్థం చేసుకోవచ్చు. ఇక రేవంత్ ప్రభుత్వం వచ్చాక ప్రతినెల ఒకటి తారీఖున జీతాలు పడేలా నిధులు సమకూర్చినప్పటికి కొన్ని ఏజెన్సీలు బ్లాక్ లో ఉన్నప్పటికీ వారినే కొనసాగిస్తున్న తీరు చూస్తే విద్యాశాఖ లో ఉన్న ఉన్నతాధికారుల పాత్రపై ఖచ్చితంగా అనుమానం వస్తుందని కావున అనేక ఏజెన్సీల విధానం తొలగించి ఒక్కో ప్రభుత్వ విభాగానికి రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి లేదా రెండు చొప్పున లేదా జిల్లాకు ఒకటి చొప్పున ఉంచి ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు వేయగలిగే వారికే ఏజెన్సీలు అప్పగిస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్రతుకులు సైతం గాడిన పడే అవకాశం ఉంది కావున గత ప్రభుత్వంలా కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరియైన రీతిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం మీడియాకు తెలియజేశారు.




# సంపాదకీయం..

## గెలుపు కోసం ఉచిత విన్యాసాలు !


ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పనిచేయడం లేదు. కేంద్రంలో పదేళ్లు దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢిల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డీ కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో  ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది. కానీ బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళ ్గా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి.  చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత  హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగా హామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రంమానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.  తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీలకన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది.  గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హామీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా  కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి. అప్పుడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని గుర్తించాలి.

# ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు

### కఠిన శిక్షలతోనే దుండుగులకు చెక్

### ప్రజలు అప్రమత్తం కావడమే పరిష్కారం





**అమరావతి,నవంబర్6( వెలుతురు):** రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకటి తరవాత మరొకటి అన్నట్లుగా అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయి. మృగాళ్లు భయం లేకుండా విచ్చలవిడిగా తెగబడుతున్నారు. బహిరంగంగా ఉరితీసే వరకు ఇవి ఆగవన్న రీతిలో సాగుతున్నాయి. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఒక్కో ఘటన చూస్తుంటే మనం నాగరిక సమాజంలోనే ఉన్నామా అన్న భయం కలుగుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా దారికి రావడంలేదు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కఠనంగా శిక్షలు పడేలా చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరిస్తున్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు కలచివేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని గుర్తించారు. ఇవి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని జనసేనాని ప్రకటించినా , తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం వహించడం ఎవరికీ మంచిది కాదు. స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు కూడా చైతన్యం కావాలి. తమపక్కనేం జరుగుతుందో గమనించాలి. అత్యాచార ఘటనలు జరక్కుండా ఓ కన్నేయాలి. దుండగులను దునుమాడాలి. ప్రజలు మేల్కొంటే ఎంతటి రాక్షసులైనా తుదముట్టించవచ్చు.

# అయ్యప్ప మాలధారులకు పండగ


## కఠిన నియమాలతో పూజలు



**తిరుపతి,నవంబర్( వెలుతురు):** కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులకు నిజమైన పండగ. ఎక్కడచూసిన మాలధారులు కనిపిస్తుంటారు. శబరిమల అయ్యప్పస్వామిని లక్షలాది మంది తమ ఇష్టమైన దైవంగా కొలుస్తారు. ఎంతో మంది దేవుళ్లు ఉన్నా..అయ్యప్పస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేయడం, 41 రోజుల పాటు దీక్ష చేపడ్డటం, ఉత్సవాలు నిర్వహించడం అన్నీ ప్రత్యేకమే. శబరిమల ఆలయం కేరళ రాష్ట్రంలోని  పట్టనంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య ఉంది. సముద్రమట్టానికి సుమారు 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంది. శబరిమలకు చేరేందుకు పంబానది నుంచి కాలినడక మార్గం తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. తిరుమల కొండలు ఎంత ప్రత్యేకమైనవో, ఇక్కడ అయ్యప్ప కొండలు కూడా అంతే ప్రత్యేకమైనవి. శబరిమలలో ఉండే 18 మెట్లు 1984 వరకు రాతి మెట్లపైనే భక్తులు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకునేవారు. అప్పట్లో భక్తులు అయ్యప్ప దీక్ష ఎన్నిసార్లు తీసుకుంటే అన్నిమెట్లకు కొబ్బరికాయలు కొంటే ఆచారం ఉండేది. ఈ ఆచారం వల్ల మెట్లపై ఉండే రాళ్లు చెడి పోవడంతో 1985 సంవత్సరం నుంచి పంచలోహంతో కప్పి మెట్లను తయారు చేయించారు. బంగారం, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి వాటిని ఈ 18 మెట్లకు అమర్చారు. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఈ మెట్లపై ఇతరులెవ్వరిని అనుమతించరు. ఈ మెట్లు ఎక్కాలంటే 41 రోజుల పాటు దీక్ష చేపట్టి, నియమ నిష్టలు, కఠిన నిబంధనలు పాటించి ఎక్కాల్సిందే.అయితే ఈ 18 మెట్లకు ప్రత్యేకత ఉంది. మొదట ఐదు మెట్లు పంచేంద్రియాలకు సంకేతం. ఆ తర్వాత 8 మెట్లు అష్టరాగాలకు సంకేతం. అనంతరం 3 మెట్లు సత్వం, తామసం, రాజషానికి సంకేతం. ఈ త్రిగుణాలు బద్ధకాన్ని విడిచిపెట్టాలని సూచిస్తాయి. చివరి రెండు మెట్లు విద్య, అవిద్యకు సంకేతం. విద్య అంటే జ్ఞానం పొందడానికి, అవిద్య అంటే అహంకారాన్ని వదిలిపెట్టడానికి సంకేతం. శబరిమలను దర్శించుకుంటే దోషాలు, కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. దీక్షను చేపట్టిన భక్తులు ఈ మెట్లను ఎక్కిన తర్వాత మొదటగా కనిపించేది ధ్వజస్తంభం.  200 ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి గర్భాలయంపైన, ఆలయం చుట్టూ బంగారు రేకులతో కప్పించారు. ఆ బంగారు రేకులపై అయ్యప్పస్వామి జన్మ రహస్యాన్ని చెక్కారు. పిల్లలు లేని పందలరాజుకు బాలుని రూపంలో అడుగులు అగుపించడం, అయ్యప్పస్వామి తన కుమారునిగా పెంచుకోవడం, అయ్యప్పస్వామి తన తల్లి ఆరోగ్యాన్ని బాగు చేయించుకోవడం కోసం, పులి పాల కోసం వేటకు వెళ్లడం, యోగముద్రలో చివరి సారి ఇక్కడ అయ్యప్ప కొలువుదీరడం లాంటి చరిత్రనంత బంగారు రేకులపై లిఖించారు.

# వాట్సాప్‌లో మరో సౌకర్యం

## రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్




**న్యూఢిల్లీ,నవంబర్( వెలుతురు):** వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ÷–లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది.  వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

# జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

### పోటాపోటీగా బిజెపి,కాంగ్రెస్ ప్రచారం




**రాంచీ,నవంబర్6( వెలుతురు):** జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని అమలుచేస్తానని ప్రకటించిన ఆ పార్టీ దానినుంచి ఆదివాసులను మాత్రం మినహాయించింది. ఇందుకు పూర్తిభిన్నంగా జెఎంఎం ఆదివాసులకు 1932 నాటి ఖతియాన్ విధానం ఆధారంగా సర్నామత నియమావళి ని అమలుచేసి ఒక ప్రత్యేక ఆదివాసీ మత గుర్తింపునకు హామీ పడుతోంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఐదు ఎస్టీ రిజర్వుడు సీట్లనూ ఇండియా బ్లాక్ గెలుచుకున్న విషయం తెలిసిందే. జెఎంఎం–కాంగ్రెస్ కూటమి ఏలుబడిలో అన్ని రకాలుగా అన్యాయమైపోయిన ఆదివాసుల ప్రయోజనాలను పరిరక్షించేది తానేనని బీజేపీ చెబుతోంది. ఇక భూకుంభకోణంలో హేమంత్ సొరేన్ అరెస్టు, సుప్రీంచొరవతో విడుదల కావడం, హేమంత్ భార్య కల్పనా సొరేన్ తెరమీదకు రావడం ఇత్యాది పరిణామాలు నిజానికి జెఎంఎంకు కొత్తశక్తిని ఇచ్చాయి. మహిళా ఓటర్లను ఆమె బలంగా ఆకర్షించగలుగుతున్నదని అంటారు. అయితే, ఓబీసీలు, ఎగువకులాల ఓట్లు అధికంగా బీజేపీపక్షాన ఉన్నందున ఇండియా కూటమిని ఆదుకోవాల్సింది ప్రధానంగా రాష్ట్రజనాభాలో దాదాపు 27శాతంగా ఉన్న ఆదివాసులే. హేమంత్ సొరేన్ మీద కేసులు, అనంతరం చంపయ్ సొరేన్ బీజేపీలో చేరడం ఇత్యాది పరిణామాల మీద జార్ఖండ్ వాసులు ఏ తీర్పు ఇచ్చారో నవంబరు 23న తేలుతుంది.

# కుల గణనతో ప్రతి ఒక్కరికి సమన్యాయం

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**శంకర్ పల్లి వెలుతురు నవంబర్ 6**

శంకర్ పల్లి మున్సిపాలిటీ 9 వ వార్డ్ భవానీ నగర్ పోచమ్మ గుడి వద్ద మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కార్యక్రమన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేసి తీరుతామని ముందడుగు వేశారన్నారు. ఈ కులగనలతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు.

ఈ కులగణలో 85 వేల మంది సిబ్బందిని వినియోగిస్తున్నామని, 150 ఇండ్లను ఒక డివిజన్ గా ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో 56 అంశాలను ప్రస్తావించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వచ్చాయన్నారు. కార్పొరేషన్ పదవులు వచ్చి వారికి పార్టీ ఆదరించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పదవులు రాని వారికి ఏ విధంగా పదవులు ఇవ్వాలి ఏ విధంగా ఆదుకుంటామనేది అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్ణయించడం జరుగుతుందన్నారు. కులగణ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

స్థానిక ఎంఎల్ఏ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. కులగణన చేయాలనే నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అతిపెద్ద నిర్ణయమని అన్నారు. ఈ కులగణ సర్వేలను ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త అధికారులకు వెన్ను దండుగా ఉండి ఈ సర్వేను విజయవంతం చేసే విధంగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ .నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమ సింగ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్, కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ జడ్పిటిసిల, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీఎం సహాయ నిధికి రూ.కోటి అందజేత



**తుర్కయంజాల్, వెలుతురు: నవంబర్ 05**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటిలు సీఎం రేవంత్ రెడ్డి చేతులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు అన్ని జిల్లా డీసీసీబీ చైర్మన్ లు,పాక్స్ లు, ఉద్యోగులు సీఎం నివాసంలో కలసి, సీఎం రిలీఫ్ ఫండ్ కు సహాయానిది గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మణితివర్యులు,సీఎం సహాయ మంత్రి వేం.నరేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, చైర్మన్ రవీందర్, డీసీసీబీ చైర్మన్ లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం నగర్ కాలనీ లో జరిగిన కులగణన సర్వే

### - కార్యక్రమంలో పాల్గొన్న ఏమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, ఎల్ బి నగర్, నవంబర్ 6:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే(కులగణన)నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బుధ వారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కాలనీ సీసాలబస్తి లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉప కమిషనర్ సుజాత,కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్,యాదాశంకర్,బైర శంకర్,విజయలక్ష్మి, వాణి,రాము, వీక్కీకిరణ్ మరియు పలువురు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన పదో వార్డ్ కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్



**తుర్కయంజాల్, వెలుతురు: నవంబర్ 05**

దీపావళి సందర్భంగా తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ మున్సిపల్ సిబ్బందికిగా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం మనకు అనేక రకాలుగా వారు చేస్తున్నటువంటి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ చెక్క శివ, వెంకమ్మ, కలమ్మ, భారతమ్మ, మేతరి సురేష్,గుడ్ల ప్రశాంత్, చెక్క ప్రదీప్, సుజాత శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన వలన మనసుకు ప్రశాంతత దొరుకుతుంది

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**శంకర్ పల్లి వెలుతురు నవంబర్ 6**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర ఐటీ శాసనసభ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ఎన్నో కార్యక్రమాలతో బిజీగా ఉంటామని దైవ కార్యక్రమములో పాలుపంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు ఐక్యంగా ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్, వార్డు కౌన్సిలర్ బొడ్డు లావణ్య, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### కులగన్న చేస్తామని గతంలో మాటిచ్చాం
### ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం
### కుల గణనకు ప్రజలు సహకరించాలి
### టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:-**

కుల గణన ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాలల సామాజిక అసమానతలు లేకుండా చేసే అవకాశం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఘట్ కేసర్



మున్సిపల్ లో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు... ఇచ్చిన మాటనువు నిలబెట్టుకునేందుకు నేడు ఆ హామీని సర్కారు నెరవేరుస్తుందని కొనియాడారు.. కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రియల్ ఎస్టేట్ రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్..

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 6:**



దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ ఒకటిగా అవతరించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాష్ట్రంలో బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని, కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెటిఆర్ పదకొండు నెలలవుతున్నా ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదని అనడానికి మీకు నోరెలా వచ్చిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం హైదరాబాద్ నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ఈ హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందడానికి కారణం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది 2004 - 2009 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేటీఆర్ ఆదాయం గురించి చెప్తున్నారు గత సంవత్సరం కంటే ఈ జులై సెప్టెంబర్ నెలలో 19500 యూనిట్ల ప్లాట్లు అమ్మడం జరిగిందని, దాదాపుగా గతేడాది కంటే ఏడు శాతం అధికంగా ఆదాయం వచ్చిందని రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, రెవిన్యూ రికార్డ్స్ చెప్తున్నాయని అన్నారు. కేటీఆర్ బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని అంటున్నారు హైటెక్స్ లో నేరేడ్కో ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో పెడితే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు హాజరై బిల్డర్లకు మనో ధైర్యాన్ని కల్పించి బిల్డర్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకి వ్యాపారస్తులకు అందరికి అనుకూలమైన ప్రభుత్వం అన్నారు. కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని అనడం హైడ్రా అనేది స్వచ్ఛమైన హైదరాబాద్ నగరాన్ని అందించడానికి నాళాలు, చెరువులు కబ్జాలు, అక్రమ కట్టడాలు అరికట్టడానికి, ప్రభుత్వ భూములు కాపాడడానికి తీసుకొచ్చిందని అన్నారు. ఈ హైదరాబాద్ నగరం భ్రష్టు పట్టడానికి, చెరువులు నాళాలు కబ్జాలకు, అక్రమ కట్టడాలకు మీ ఎమ్మెల్యేలు, మీరు కారణం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఈ పదకొండు నెలల కాలంలో నిర్మాణ రంగం కిందామీదయ్యింది అంటున్నారు. గత పది ఏళ్లలో మీరు తీసుకున్న నిర్ణయాలు కాదా, మున్సిపల్ శాఖ మంత్రిగా మీరు ఇచ్చిన పర్మిషన్ లు కాదా, మీ నాయన ప్రభుత్వ భూములు అమ్మి హైప్ చేసింది మీరు కాదా ఆ తప్పులన్నీ మీరు చేసి కాంగ్రెస్ వల్లే ఇలా అయిపోతుందని చెప్పటానికి బుద్ధి ఉండాలని అన్నారు.

# ఆరుట్ల లో కుల గణనను ప్రారంభించిన ఏమ్మెల్యే రంగారెడ్డి



**వెలుతురు, రంగారెడ్డిజిల్లా. నవంబర్ 6:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే ను బుధవారం ఇబ్రహీంపట్నం నియోజికవర్గం ఆరుట్ల గ్రామంలో ఘనంగా ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కుల గణన ద్వారా పేదలకు మేలు జరుగుతుందన్నారు.అదేవిధంగా మంచాల మండలం లొయపల్లి బోడకొండ మంచాల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన ఆరుట్ల శ్రీ కాశీ బుగ్గ జాతర ఏర్పాట్ల పై మంచాల ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి..వివిధ మున్సిపల్ మరియు సింగల్ విండో చైర్మన్ లు..నియోజికవర్గ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు రైతులు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## మురికి కాలువకు మోక్షం

### రూ.కోటిలతో పనులు ప్రారంభించిన కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొషిక ఐలయ్య



**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 06**

22వ వార్డులో పలు కాలనీలలో నెలకొన్న దీర్ఘకాల సమస్యలను పరిష్కారానికై కోటి రూపాయలతో ట్రంక్ లైన్ పనులను స్థానిక కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొషిక ఐలయ్య ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ రామ్ రెడ్డి సహాయ సహకారాలతో పనులను ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ రజింత్ ప్రైమ్ హోమ్స్ కాలనీ, నవభారత్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ ఫేస్ 3, సాయి ప్రియ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీల మధ్య ఉన్న ప్రధాన మురుగు నీటి సమస్యను పరిష్కరించడానికి కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, రాజు నాయక్, రాగ్యా నాయక్, వెంకటేష్ యాదవ్, వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 6:**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వేలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం పాల్గొన్నారు. శేరి లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ నుండి తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ విషయాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సి. ఓ పాపయ్య గౌడ్ లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళ్లి సుమారు 55 అంశాలకి వివరాలను సేకరించాలి కావున ఓపికతో సమగ్రంగా నిజాయితీతో సమాచారం తీసుకొని వాళ్లకి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా సర్వే చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనుచరుడి తల్లి మృతి అంతిమ యాత్ర లో రాం రెడ్డి

**వెలుతురు. మంచాల. నవంబర్ 6:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, బోడకొండ గ్రామానికి చెందిన దండెం రామన్న ముఖ్య అనుచరుడు జటోత్ సాయి తల్లి జటోత్ కమల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె గత కొన్నిరోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధ వారం తుదిశ్వాస విడిచారు, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజక వర్గం బీఆర్ ఎస్ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి కమల పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అదేవిధంగా మాతృవియోగంతో దుఃఖంలో ఉన్న తన అనుచారుడికి ధైర్యాన్నిస్తూ రాం రెడ్డి ఇతర రాజకీయ నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు,

## ఎంపీ ను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్

**యాదాద్రి జిల్లా వెలుతురు న్యూస్ నవంబర్ 6**



రామన్నపేట మండలం భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని విమర్శించే, స్థాయి నకిరేకల్ మాజీ MLA చిరుమర్తి లింగయ్య ది కాదని జిల్లా నాయకులు పూస బాలకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టో తూచా తప్పకుండ అమలు చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పై పని కట్టుకొని బురద జల్లే ప్రయత్నంలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఆరోపించారు.అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు చిత్తుగా ఓడించిన లింగయ్యకు బుద్ధి రాలేదు అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని. ఈ సందర్బంగా అయన హెచ్చరించారు.

## భారీగా అయ్యప్ప దీక్షను స్వీకరించిన స్వాములు

### వందలాది భక్తులతో కిక్కిరిసిన శబరి నగర్ అయ్యప్ప దేవాలయం

### వెల్లివిరిసిన ఆధ్యాత్మికత





**వెలుతురు న్యూస్ సూర్యాపేట:**

కార్తీక మాసం మొదటి బుధవారం రోజున అయ్యప్ప దీక్ష స్వాములతో శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం కిటకిటలాడింది. పట్టణంతోపాటు పరిసర గ్రామాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి దీక్షను స్వీకరించారు. కార్తీక మాసం కంటే ముందు నుండే అయ్యప్ప స్వాములు దీక్షను స్వీకరించగా బుధవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 750 మంది స్వాములు దీక్షను స్వీకరించారు. దీక్ష స్వాముల భజనలతో దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన పి ఎస్ ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి





**వెలుతురు న్యూస్ నూతనకల్**

సోమ్లతండ గ్రామంలో నూతన IKP సెంటర్ ను ప్రారంభించిన PACS చైర్మన్ నాగం జయసుధ- సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మద్దతు ధరకు అనుగుణంగా తమ దాన్యం అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన ప్రతి గింజ కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, apm రమణాకర్, apo ముత్తయ్య, cc సరస్వతి, ikp నిర్వహకులు సుఖాను, గ్రామ శాఖ అద్యక్షులు రాజు, రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆక్టివ్ సభ్యత్వాన్ని లాంచ్ చేస్తున్న పార్లమెంట్ సభ్యులు జీ నగేష్

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 06:**



బుధవారం రోజున అదిలాబాదులోనీ ఎంపీ గారి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆక్టివ్ సభ్యత్వాన్ని లాంచ్ చేస్తున్న గౌరవ పార్లమెంట్ సభ్యులు జీ నగేష్, అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు బ్రహ్మానందం ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది

## అంబుజా సిమెంట్ కంపెనీకి అనుమతులు ఇవ్వద్దు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**యాదాద్రి జిల్లా వెలుతురు న్యూస్ నవంబర్ 6**



రామన్నపేట మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ,8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి సుందరీ కరణ పరిశీలన కార్యక్రమం గురించి, వలిగొండ మండలం సంగెం గ్రామమునకు, వస్తున్నారు. దానికి పది కిలోమీటర్ల దూరాన, రామన్నపేట పట్టణ కేంద్రమునకు రాగలరని, ఇక్కడ ఏర్పాటు చేయబోయే, అంబుజా ఆదాన్ని సిమెంట్ పరిశ్రమ గురించి, ఇక్కడి రైతుల ఇక్కడ వర్తక వ్యాపారులు కులవృత్తి దారుల, బాధలు వినాలని, సిమెంట్ కంపెనీ వల్ల, రామన్నపేట మండలంలోని గ్రామాలన్నీ పూర్తిగా ,ధ్వంసమై ఎడారిగా, మారే పరిస్థితి ఉంది. కావున ఎట్టి పరిస్థితుల్లో, ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీకి అనుమతులు, ఇవ్వొద్దని, మీరు సంఘం కు వచ్చే లోపే కంపెనీకి అనుమతులు ఇవ్వమని, ప్రకటన చేసి, బర్త్డే గిఫ్ట్ గా, మా రామన్నపేట ప్రజలకు తెలియజేయాలని, కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బందెల రాములు. కంభంపాటి శ్రీనివాస్ .రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి. మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం ,ఎండి అమీర్ నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, ఎస్కే చాంద్, కూనూరు ముత్తయ్య, జాడ సంతోష్ ,మిర్యాల మల్లేశం, లవణం రాము రామిని లక్ష్మణ్ బొడ్డు అల్లయ్య, ఎండి అజాజ్, జాల అమరేందర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ళ అశోక్ ,గంగుల రాఘవరెడ్డి, కంచి నరసింహ, బొడ్డుపల్లి రాజు ,మామిళ్ళ కుమార్, వర్కల రమేష్, లవణ ఉపేందర్, ఎండి మోసాబ్ బాసాని రాజు, కల్లూరి నరేష్, ఎండి అంజాద్, కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం



**యాదాద్రి జిల్లా వెలుతురు న్యూస్ నవంబర్ 6**

రామన్నపేట మండలం మూడోసారి దేశంలోకి అధికారంలోకి వచ్చిన, బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రజల్లో మత వైశ్యామ్యాలు ప్రేరేపిస్తుందని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం తెలిపారు. పల్లివాడ గ్రామంలో సిపిఎం ఎనిమిదవ గ్రామ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశాన్ని ఆదాని అంబానీలకు దోచిపెడుతూ కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలు చేస్తూ ప్రజా వ్యవస్థను విధ్వంసం చేస్తుందని, యువతకు ఉపాధి కల్పిస్తామని నల్లధనాన్ని తీసుకొస్తామని మాయమాటలు చెప్పి, ప్రజలను మోసగించిందని, అన్నారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలతో అధికారంలోకి, వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విఫలమైందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని, తెలియజేశారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది.

**నూతన గ్రామ శాఖ ఎన్నిక**

గ్రామ శాఖ కార్యదర్శిగా పావిరాల మత్స్యగిరి, సహాయ కార్యదర్శిగా గట్టు ఉపేందర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల్ల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు కల్లూరి నాగేష్,శాఖ నాయకత్వం జనాపాల లక్ష్మణ్, బైకానీ నరసింహ,దండిగా నరసింహ, జనపాల రమేష్,కల్లూరి నరసింహ,గట్టు నరసింహ, మునేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమం

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 6**




పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుంది. సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ నందు సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సెల్ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయి. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడినారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా వినియోగదారులు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో చాలా రకాలుగా సైబర్ మోసాలకు గురవుతూ ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని డిఎస్పీ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ఈరోజు సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశాము అని తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ (x) ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్స్ ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినది, హాస్పటల్ లో డబ్బు కట్టాలి, ఆధార్ అప్డేట్ చేయాలి, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారు అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమంటారు ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దు అని డి.ఎస్.పి తెలిపారు. మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు, మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు, మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతున్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు పలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమౌంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవాలంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపుతారు.అలాంటివి అసలు నమ్మవద్దు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దు ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది అన్నారు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, www.cybercrime.gov.in కు పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, SI గోపికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 6**

జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్లో జరిగిన RTC విశ్రాంత ఉద్యోగి బెల్లి నర్సయ్య కుమార్తె వివాహా వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి . బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాగౌడ్ వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## టీయూటీఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయాలి !

### టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



**సూర్యాపేట వెలుతురు నవంబర్ 06:**

తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించుకొని 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నవంబరు 10 వ తేదీన ఆదిలాబాదు జిల్లాలో టీయూటీఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలు జరగనున్న సందర్భంగా ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి నందు తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు దామెర శ్రీనివాస్ రాష్ట్ర విద్యాసదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూటీఎఫ్ సంఘం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించడం కోసం,తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమమే ఊపిరిగా అలుపెరగని పోరాటం చేయడం కొరకు టీయూటీఎఫ్ సంఘం చారిత్రక అవసరంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి నిరంతరం ప్రాతినిధ్యాలు చేస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేరుస్తున్నదని,వేలాదిగా ఉపాధ్యాయులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనుటకు టీయూటీఎఫ్ అన్ని స్థాయిలలోని నాయకత్వం నిరంతరం చేసిన కృషి మరువలేనిదని,కనుక ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై టీయూటీఎఫ్ ఆరవ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. మామిడి అరవిందు, జిల్లా అధ్యక్షులు, కస్తూరి కిషన్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట జిల్లా శాఖ. పాల్గొన్నారు

## ఉద్యమకారుల ఆత్మీయ భేటీ...!

### దేవేందర్ గౌడ్ ను కలిసిన మంద కృష్ణ మాదిగ

**రాపర్తి భాస్కర్ గౌడ్**

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 6:**

బుధ వారం నాడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ ను తుక్కుగూడ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి చేసిన ఉద్యమాలను ప్రస్తావించారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ సేవా సొసైటి ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణి

### సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య

**యాదాద్రి జిల్లా వెలుతురు న్యూస్ నవంబర్ 6**

రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో ఉన్న అంగవైకల్యులందరికి ఆసరగా, సేలందించాలనే తపనతో, బెస్ట్ సేవా సోసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య తను చేస్తున్న సేవలలో బాగంగా నేడు గ్రామంలోని, అంగవైకల్యులకు మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి బచ్చువిక్రమ్, సుష్మిత గార్ల సహకారంతో






దుప్పట్లు అందించనైనది. ఈ సమావేశం బేస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుక్కా ఈశ్వరయ్య పాల్గొని వారు మాట్లాడుతూ,అంగవైకల్యం అనేది శారీరక లోపమే కానీ, హృదయానికి కాదని, వికలాంగులు అయినంత మాత్రాన, నిరాష చెందకూడదని , మనోధైర్యంతో ఆ లోపాన్ని అధిగమించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. వికలాంగులకు అనుకూలమైన పరికరాలు ఉచితంగా, పలు సేవాసంస్థలు, ప్రభుత్వాలు అందించే, వివిధ రకాల సంక్షేమ పథకాలను, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని , నా వంతు , మా సొసైటీ నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని, అట్టడుగు వర్గాలకు మా సంస్థ ద్వార పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు ,గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్ , వికలాంగుల సంఘం జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి , కన్నెబోయిన మంగమ్మ , చిల్ల రమాదేవి , కన్నెబోయిన సత్యనారాయణ , గ్రామపంచాయతీ సిబ్బంది ఉప్పునూతల నరసింహా , జోగు కిషన్ , కిన్నెర రమేష్ కవిత , యశోద , బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ ను కలిసిన ముఖ్య మంత్రి, ఇతర నేతలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 6:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ(ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీల) సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డితో కలిసి బుధవారం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ కుల గణన కార్య క్రమం ప్రారంభించడం గురించి ఆయనకు వివరించారు. జనాభా గణన. ఇతర అనేక అంశాలపై ప్రజల నుంచి విషయాలను సేకరించానున్నారని గవర్నర్ కు వివరించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి . ఎంపి బాల రాం నాయక్.ప్రభుత్వ సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి





**శంకర్పల్లి వెలుతురు నవంబర్ 6**
శంకరపల్లి మున్సిపల్ పరిధిలో గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాలను బుధవారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత గురించి ఆరా తీసి పాఠశాల పరిశుభ్రతలో శ్రద్ధ వహించమని చెప్పారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు అందజేశారు. అలాగే తరగతుల్లో ఉన్న ప్యానల్ బోర్డులు ఉపయోగించాలని పాఠశాల గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసుకోవడానికి లక్ష రూపాయలు అందచేయడానికి ముందుకు వచ్చారు. పాఠశాల క్రీడాస్థల అభివృద్ధికి క్రీడా సామాగ్రికి 5 లక్షల రూపాయలు విరాళంగా ఇప్పిస్తామన్నారు.

## ఘనంగా రామకృష్ణ వీధి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలు...





**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 6:**
వివేకానంద నగర్ రామకృష్ణ వీధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 21వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు, చంద్రకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవికుమార్ కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు కార్యదర్శి రాంచందర్రావు, తాండవ కృష్ణ, జి.ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వంశీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రవికుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము జనంపల్లి పురేందర్ రెడ్డి సునీత దంపతులు అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహించారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన

**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి, నవంబర్ 6:**
రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలం లోని రాంపల్లి దాయర, గోధుమకుంట, శామీకర్ పేట్ లోని అంతాయిపల్లి లలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపిడిఓ లకు సూచించారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్





ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలను సూచించారు. కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా తెలపాలన్నారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ గ్యాం నాయక్ ను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా అడిగి తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడిఓ గీన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్**

**అయినా మారని తీరు.. వనపర్తిలోనూ అవినీతి జోరు**

**ప్రభుత్వం బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు.. నిబంధనలకు విరుద్ధంగా విధులు**

**ఇర్ఫాన్ అవినీతిపై ఉన్నతాధికారులకు ఫిర్యాధు చేస్తాం**

**బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జిల్లా వెలుతురు నవంబర్ 06:**
సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్ఫాన్ గారు పనిచేసిన ప్రతి చోట అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారని, అయినా తీరు మార్చుకోకుండా వనపర్తిలోనూ అవినీతి జోరు కొనసాగిస్తున్నారన్నారు. ఆయనను ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. కొత్త అధికారిని రానివ్వకుండా అవినీతి సొమ్ముతో ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఆటలు ఆడుతున్నాడని మండిపడ్డారు. డీఎంగా చేసిన వ్యక్తికే అనుభవం లేదని వంకలు పెడుతూ పొంకనాలు కొడుతున్నారని, పనిచేసిన ప్రతీ చోటా.. అయితే సస్పెన్షన్ లేకపోతే నోటీసులు అందుకున్న చరిత్ర ఇర్ఫాన్ కు ఉందని, ఇక్కడ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యి.. బదిలీ అయినా వెళ్లకుండా నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం మిల్లర్లను కూడా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కు ఈ తతంగం తెలియడం లేదా అని ప్రశ్నించారు. అదిలాబాద్ జిల్లాలో గోదాం ఇంచార్జిగా ఉండి అవకతవకలు చేస్తే మొదటిసారి సస్పెండ్ చేశారని, వరంగల్ రూరల్ జిల్లాలో మళ్ళీ అవినీతికి పాల్పడితే రెండవసారి సస్పెండ్ చేశారన్నారు. కామారెడ్డిలో రైస్ మిల్ పెట్టి దాదాపు 40 ఎసికెల (4కోట్ల రూపాయల) ధాన్యం బంకర్ కింద దాచిపెడితే విచారణ జరిపిన అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారని, ఈ విషయంలో క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు సమాచారం ఉందన్నారు. అక్కడి నుండి వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తే లాంగ్ లివ్ పెట్టి అక్కడ రిలీవ్ కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా వనపర్తిలో జాయిన్ అవ్వడమే కాకుండా విధులు నిర్వర్తిస్తూ జీతం తీసుకుంటున్నాడని దీనిపై కూడా విచారణ జరుగుతుందన్నారు. గతంలో ముదిరెడ్డిపల్లి ఐజి గోదాముల్లో 28 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ మరియు జడ్చర్ల IG గోదాముల్లో 27 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ బియ్యాన్ని హెడ్ ఆఫీస్ నుంచి అధికారులు వచ్చి రిజెక్ట్ చేసి వాటిని రీప్లేస్ చేయాలని చెప్పారన్నారు. ఈయన వచ్చాక ఆ బియ్యాన్ని రీప్లేస్ చేయకుండా మిలర్లతో డబ్బులు తీసుకుని వేరే జిల్లాకు పంపించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో గోదాములు ఖాళీగా ఉన్నప్పటికి స్వప్రయోజనాల కోసం షాద్ నగర్ లో గోదాములు లీజుకు తీసుకుని అవినీతికి పాల్పడటం జరిగిందన్నారు. ఆయన వనపర్తికి వచ్చిందే దొడ్డి దారిన అని, పనిచేస్తుందే అక్రమంగా అయినా ఇక్కడి నుండి ఆయనను రిలీవ్ చేయకుండా కొనసాగించడం సమంజసం కాదన్నారు. అవినీతి అధికారి ఇర్ఫాన్ గారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే అతనిపై సివిల్ సప్లయ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాధు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు, నాగరాజు గౌడ్, రామన్ గౌడ్, రమేష్ ,సత్యన్న, అల్వాల కృష్ణయ్య, మధుసూదన్, రాజు, అశోక్, సత్తూర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్ల కు హైడ్రా తో ఆందోళన వద్దు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి




రాపర్తి భాస్కర్ గౌడ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 6:**
బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన అవసరం లేదనీ హైడ్రాఅనుమతులు ఇవ్వదనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన బుధవారం బ్యాంకర్ల తో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ హైడ్రా గురించి ఆందోళనలు అవసరం లేదన్నారు. అలాగే రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల రికవరీ రేటు 98 శాతానికి పైగా ఉందన్నారు వారికి పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వాలని బ్యాంకర్ల ను ఈ సందర్భంగా భట్టి విక్రమార్క కోరారు. మహిళల గౌరవం, మర్యాదతో జీవించేందుకే ఉచిత బస్సు ప్రయాణం పథకం ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో ఉండాలనీ మాది ప్రజా ప్రభుత్వం ప్రజల పట్ల కమిట్మెంట్ తో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు,

## హిమాయత్ నగర్ లో ఘనంగా ప్రారంభమైన కుల గణన కార్యక్రమం




**వెలుతురు హిమాయత్ నగర్, నవంబర్ 6:**



హిమాయత్ నగర్ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన బీసీ ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ యొక్క కుల గణన సర్వే కార్యక్రమం హిమాయత్ నగర్ డివిజన్లో విట్టల్ వాడి బస్తీలో మున్సిపల్ డీఎంసీ మారుతి దివాకర్ .హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటి మూడు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి ఒక స్టిక్కరింగ్ పెట్టి ఆ ఇంటి వారి యొక్క ముఖ్య ఆధారాలను ఇంటివారికి సంబంధించిన వివరాలను సిద్ధంగా పెట్టుకుని అధికారులు వచ్చినప్పుడు వివరాలను వారికి చూపించి వారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 56 ప్రశ్నలకు సమాధానాలు ఇంటి యజమాని వద్ద నుండి తెలుసుకొని వారి కులము ఆర్థిక స్థితి వారి ఇంట్లో ఉండి చదువుకునే వారు మరియు విదేశాలకు వెళ్లి చదువుకునే వారి వివరాలను తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు వారి యొక్క అవసరాలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగపడుతుంది నీకు ప్రజలందరూ కూడా సహకారం అందించాలని కోరడమైనది, ఈ యొక్క కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ వనజ ,ప్రాపర్టీ టాక్స్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ ,ఏం సి రవీందర్ గౌడ్, బిల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము,, సరస్వతి, సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి రామన్ గౌడ్ స్థానికులు ప్రియరాజస్వాల్, ప్రదీప్ రెడ్డి, సంజీవరెడ్డి, రమేష్, డేవిడ్, మహేష్, అనీష్, మన్సూర్, భాష, సందీప్, శేఖర్, శివకుమార్, అభిషేక్, హితేష్, శివ యాదవ్, సుజాత, అనుష, జగదీష్, ఆదర్శ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇఫీ ఆధ్వర్యంలో నలుగురు భారతీయ సినీ దిగ్గజాల శతాబ్ది ఉత్సవాలు

## కొత్త హంగులతో రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు, మహ్మద్ రఫీ కళాఖండాలు




**వెలుతురు హైదరాబాద్ ఇఫి వుడ్ , పిఐబి నవంబర్ 06 2024:**
భారతీయ సినిమాను బహుముఖీనంగా తీర్చిదిద్దిన నలుగురు సినీ దిగ్గజాలకు 55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తగిన రీతిలో గౌరవించనున్నది. సినిమా రంగంలో అసాధారణ సేవలందించిన– రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్), మహమ్మద్ రఫీల గౌరవార్థం.. ఇఫీ ప్రత్యేక కార్యక్రమాల్ని రూపొందించింది. వీటిలో అనేక సినిమా ప్రదర్శనలు, ముఖాముఖి కార్యక్రమాలు, ఇంకా ఇతర కార్యక్రమాల ద్వారా ఈ కళాకారుల గురించి ప్రతినిధులకు పరిచయం చేస్తారు.

**కాలదోషం పట్టని అపురూప చిత్రాలను పునరుద్ధరించిన ఎన్ఎఫ్ డీసీ - ఎన్ఎఫ్ఏఐ**

అజరామరంగా నిలిచే ప్రముఖుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ఇఫీ ఆయా కళాకారులకు నివాళి అర్పించనున్నది. ఎన్ఎఫ్ డీసీ – ఎన్ఎఫ్ఏఐ అపురూప చిత్రాలను పునరుద్ధరించాయి. భారత సినీ చరిత్రలో పేరెన్నిక గన్న చలన చిత్రాలను ప్రేక్షకులకు పరిచయం చేయాలని నిర్ణయించారు. పాత చిత్రాలకు కొత్త హంగులు అందించడం ద్వారా వాటిని పునరుద్ధరించి, ప్రేక్షకులకు కనువిందు చేయనున్నారు.
డిజిటల్ గా పునరుద్ధరించిన రాజ్ కపూర్ చిత్రం ఆవారాను ప్రదర్శించనున్నారు. సగటు మనిషి జీవితంలోని ఆత్మీయతానురాగాలు, హాస్యం, సహానుభూతులను కళ్లకు కట్టినట్లు రాజ్ కపూర్ ఆ సినిమాలో చూపించారు. పునరుద్ధరించిన సినిమాను ప్రదర్శించడం ద్వారా– రాజ్ కపూర్– భారతీయ సినిమాకు అందించిన అద్వితీయమైన సేవలతోపాటు, సామాజిక అంశాలను నిశితంగా, ఆర్ద్రంగా చిత్రించిన వైనాన్ని కళ్లకు కట్టనున్నారు.
తపన్ సిన్హా దర్శకత్వం వహించిన హార్మోనియం చిత్రాన్ని ప్రదర్శిస్తారు. దీని ద్వారా తపన్ సిన్హా క్లిష్టమైన కథన శైలి గురించి ప్రేక్షకులు తెలుసుకోవడం వీలవుతుంది. బలమైన ఇతివృత్తానికీ, నిశితమైన కథనానికీ పేరెన్నికగన్న 'హార్మోనియం'... సిన్హా కళాత్మక ధోరణి, సినిమా శైలికీ ఉదాహరణగా నిలిచింది.
సినీ చరిత్రలో అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) స్థానాన్ని సుస్థిరం చేసిన చలనచిత్రం 'దేవదాసు'ను ఇఫీ ప్రదర్శించనున్నది. దేవదాసు.. ఇఫీ ప్రదర్శనల్లో హైలైట్ కానున్నది. పునరుద్ధరించిన ఈ సినిమాలో... దేవదాసుగా ఏఎన్నార్ పాత్ర మరింత ఆకర్షణీయంగా ఉంది. భారతీయతను నిశితంగా ప్రతిబింబించే పాత్రలో ఆయన భావోద్వేగభరిత ప్రదర్శనతో నేటి తరం ప్రేక్షకులు తాదాత్మ్యం చెందడం ఖాయం.
చివరిగా, హమ్ దోనో చిత్రాన్ని ప్రదర్శిస్తారు. ఆడియో, వీడియోపరంగా ఈ సినిమాకు మెరుగులు దిద్దారు. దిగ్గజ గాయకుడు మహమ్మద్ రఫీ చిరస్థాయిలో నిలిచే పాటలందించారు. సంగీతం, సినిమా రంగాలకు రఫీ అందించిన అసాధారణ సేవలకు తార్కాణంగా ఈ ప్రదర్శన నిలుస్తుంది. అన్ని తరాల వారినీ మంత్రముగ్ధులను చేసే ఆయన స్వరం వీనుల విందు కానున్నది.

**సినీ ధృవతారల ఉత్సవం...**

చిత్రాలను ప్రదర్శించడంతోపాటు, ఈ నలుగురు సినీ ధృవతారల కృషిని ఈ చిత్రోత్సవమంతా ఇఫీ స్మరించుకుంటుంది. వారి జీవిత విశేషాలను వివరిస్తూ, వారి విజయాలను శ్లాఘిస్తూ ప్రారంభోత్సవంలో ఒక అద్భుతమైన ప్రదర్శనను రూపొందించారు. వారి సినీ ప్రస్థానాన్ని కళ్లకు కట్టేవిధంగా ఆడియో విజువల్ ప్రదర్శన కూడా నిర్వహించనున్నారు.
చర్చలు, సదస్సులు: గౌరవ అతిథులు, కుటుంబ సభ్యులతో చర్చలు, మౌఖిక సదస్సులు ఉంటాయి. వాటి ద్వారా వారి జీవిత విశేషాలను ప్రేక్షకులకు అందిస్తారు. చలనచిత్ర పరిశ్రమపై వారి కృషికి సంబంధించి వ్యక్తిగత, వృత్తిపరమైన అంశాలను ఎన్నింటినో ఆహూతులకు అందిస్తారు.

**మై స్టాంప్ ఆవిష్కరణ:**

భారతీయ సంస్కృతి, సినిమాపై చెరగని ముద్రకు ప్రతీకగా, ఈ సినీ దిగ్గజాలకు గౌరవ సూచకంగా ప్రత్యేకమైన స్టాంపును ఇఫీ ఆవిష్కరించనుంది.
రెండు భాషల్లో కరపత్రాలు: నలుగురి విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... ప్రత్యేకంగా రెండు భాషల్లో విడుదల చేసే కరపత్రాలు ప్రతినిధులను ఆకట్టుకోనున్నాయి.

**పాటల ప్రస్థానం:**

రాజ్ కపూర్ – మహ్మద్ రఫీ 150 పాటలతోపాటు తపన్ సిన్హా– ఏఎన్నార్ 75 పాటల సంగీత ప్రస్థానంపై రూపొందించిన కార్యక్రమం ఈ దిగ్గజాలు సంగీతపరంగా చేసిన కృషిని ప్రేక్షకుల ముందుంచుతుంది. భారతీయ సినీ సంగీతంపై వారు వేసిన చెరగని ముద్రను ప్రతిబింబిస్తుంది.

**ప్రదర్శన:**

రాజ్ కపూర్, తపన్ సిన్హా, ఏఎన్నార్, మహ్మద్ రఫీ జీవిత విశేషాల అరుదైన జ్ఞాపకాలు, చిత్రాలు, కళాఖండాలతో నిర్వహించే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ కానున్నది.

**ప్రత్యేక కార్యక్రమాలు:**

ఈ ఉత్సవం సందర్భంగా ఒక్కో సినీ దిగ్గజానికి... ఒక్కో రోజు చొప్పున ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. ప్రేక్షకులను నిమగ్నం చేసే కార్యక్రమాలు, డిజిటల్ ప్రదర్శనలు, క్విజ్ నిర్వహణ వంటివి అందులో ఉన్నాయి. ప్రేక్షకులకు ఈ దిగ్గజాల విశేషాలను తెలియజెప్పడంతోపాటు, శాశ్వతమైన వారి ఘనతను చాటడానికి ఇవి ఉపయోగపడతాయి.

**సైకత కళా ప్రదర్శన:**

దిగ్గజ కళాకారులకు నివాళిగా ఈ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కళా అకాడమీలో పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ సైకత కళాకారుడు శ్రీ సుదర్శన్ పట్నాయక్ సైకత కళా ప్రదర్శన ఉంటుంది.

**ఘన నివాళి**

కళ, చరిత్ర, భాగస్వామ్య అనుభవాలను ఒకే వేదికపై నుంచి అందించడం ద్వారా వారి ఘనతలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వాలని, దాంతోపాటు సినీ ప్రపంచంపై రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు, మహ్మద్ రఫీ ప్రభావాన్ని చిరస్థాయిలో నిలపాలని ఇఫీ భావిస్తోంది.
ఇఫీ అంటే సినిమాల ప్రదర్శన, సినీ ప్రేమికుల సంగమం మాత్రమే కాదు! స్థూలంగా.. నిపుణులైన అనేకానేక మంది కళాకారుల సినీ అనుభవాలను పంచుకోవడం ఈ ఉత్సవ ఉద్దేశం. సినీ వినీలాకాశంలో... ఒక వెలుగు వెలిగిన ధృవతారల విశేషాలు భావితరాలకు కూడా ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.

## ఆర్ జి -1లో విజిలెన్స్, వారోత్సవాలు



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 6**

ఆర్జీ.1 ఏరియా జియంకార్యాలయంలోసమావేశాహాలు నందు, బుధవారం. విజిలెన్స్, అవగాహనా వారోత్సవాలు - 2024 సందర్భంగా రామగుండం రీజియాన్.1,2,3 ఎ.యల్.పి, భూపాలపల్లి, నుండి వివిధ శాఖలా ఉన్నతాధికారులతో కిషోర్, బగాద్దేయో గెస్ట్ లెక్చర్,హజరై విజిలెన్స్ అవేర్‌నెస్ లో భాగముగా" కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ" అనే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపన్యాస వివరణాత్మక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా కిషోర్ బగాద్దేయో గెస్ట్ లెక్చర్, మాట్లాడుతూ "సమగ్రత సంస్కృతి - దేశ పురోభివృద్ధి" కల్చర్ ఆఫ్ ఇంటిగ్రిటి, ఫర్,నేషన్,స్, ప్రోస్పేరిటీ, అనే నినాదంతో ఈసంవత్సరం విజిలెన్స్ వారోత్సవాల ఉద్దేశమని, ఎన్నో సహజ వనరులు, అపరిమి తమైన మానవ వనరులు ఉండికూడ మనదేశం తగినంత వేగంగా అభివృద్ధిచెందక పోవడానికి కారణంఅవినీతిఒక ముఖ్య కారణమని, కావునఈఅవినీతిని నిర్మూలించాడానికి కేవలం ప్రభుత్వము రూపొందించే చట్టాలు, నిబంధనలు మాత్రమే సరిపోవని, ప్రతి ఒక్కరూ స్వార్ధాన్ని విడనాడి,సామాజిక భాధ్యత కలిగి, అవినీతి, లంచగొండి తనములకు వ్యతిరేకంగా ఆచరణ ప్రారంభించాలని, సింగరేణిసంస్థలో అవినీతి అనే మాటకు తావులేకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీతో పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిరణ్ బాబు అంజనేయులు, మోహన్,రావు, క్రాంతి, దాసరి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి,డానియల్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, సారంగ పాణి, హన్మంతరావు, శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

## విశ్రాంత డీఎస్పీకి 'నల్ల వజ్రం' పురస్కారం



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 6:**

తార ఆర్ట్స్ అకాడమీ ఇటీవల ఎన్టీపీసీలో నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవాలలో కోల్ బెల్ట్ కు చెందిన పలువురు విభిన్న రంగాల ప్రతిభావంతులకు 'నల్లవజ్రం' పురస్కారాలను అందచేసిన విషయం విదితమే. అనివార్య కారణాలతో ఆ రోజు కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన గోదావరిఖనికి చెందిన రిటైర్డ్ డీఎస్పీ జీదుల రవీందర్ కు నిర్వాహకులు బుధవారం గోదావరిఖని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శాలువాతో ఆత్మీయంగా సన్మానించి 'నల్లవజ్రం' పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఇండియన్ పీపుల్ థియేటర్ ఆర్ట్స్ ఉపాధ్యక్షులు కే.స్వామి మాట్లాడుతూ సింగరేణి కార్మికుని కుమారుడైన రవీందర్ ఎస్ఐగా ఉద్యోగంలో చేరి, డీఎస్పీగా ఎదగడం గర్వకారణమని, ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సన్మాన గ్రహీత రవీందర్ మాట్లాడుతూ ప్రిపరేషన్ కు తగిన సౌకర్యాలులేని ఆ రోజుల్లో తాను పోలీస్ ఉద్యోగంలో చేరడానికి ఎంతో శ్రమపడ్డానని, ప్రస్తుత పరిస్థితులలో ఉన్న ఎన్నో వనరులను ఉపయోగించుకొని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేజిక్ రాజా, చంద్రపాల్, కన్నం లక్ష్మి నారాయణతోపాటు రవీందర్ సహాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, కనకయ్య, రాజిరెడ్డి, రాజయ్య గౌడ్, జాన్ ఈవెన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది విధులకు భంగం కలిగించారని, 30 మంది టిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 6:**

అడ్డగుంటపల్లి నందు గల సిరి ఫంక్షన్ హాల్ నుఅక్రమంగా నిర్మించినారు నాలాను ఆక్రమించుకున్నారని మున్సిపల్ అధికారులు గుర్తించి అట్టిఅక్రమ నిర్మాణాలను తొలగించినందున ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం,టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ ఆఫీసు లోపలికి దౌర్జన్యంగా ప్రవేశించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసినారని ఆఫీసులో ఉన్న అధికారులు తమ పని వారు తాము చేసుకోకుండా విధులకు ఆటంకం కలిగించారని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు తిరుపతి రాజేష్ వేణు 30మందిపైనదరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదుచేసి విచారించడం జరుగుతున్నది ప్రజలందరికీ పోలీస్ శాఖతరపున విజ్ఞప్తి ఏమనగాఏవైనా సమస్యలుఉంటే సామరస్యపూర్వకంగా శాంతియుత మార్గంలోవారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టిలోకి తీసుకెళ్లాలి తప్ప ఇలాంటి దౌర్జన్యాలుగాని ప్రజలకు ఇబ్బంది కలిగించేచర్యలుకానీ చేయకూడదనిచట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరుచేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించనైనది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 6:**



మండల పరిధిలోని వరిగుంతం, కొల్చారం, రంగంపేట, సంగాయిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తహసిల్దార్ గఫర్ మియాతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం తూకం, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను సందర్శించామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులు ధాన్యాన్ని తేవాలన్నారు. తూకంలో, ధాన్యం తరలింపులో సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ప్రణతి, సీఈవోలు కృష్ణ, రాములు, నవీన్, సిబ్బంది నరసింహులు, రైతులు ఉన్నారు.

## పోషకాహార సహిత వ్యవసాయం ఎక్కువ విస్తరణ చేయాలి...

### - డా. విజయ ఖాదర్, రిటైర్డ్ డీన్, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ




**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి అనుసంధాన అఖిల భారత చిరుధాన్యాల చెల్లండ్ల సమాఖ్య వారు నాలుగవ జాతీయ సదస్సు రెండవ రోజు బుధవారం డిడియస్-కెవికె ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. గత రోజు జరిగిన చర్చలను ముందుగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న డా. విజయ ఖాదర్, రిటైర్డ్ డీన్, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాట్లాడుతూ "గత కొద్ది దశాబ్దాలుగా మన దేశం లో ఆహార భద్రత మెరుగు పడింది, కానీ పోషకాహార లోపాలు పెరిగిపోయాయి అన్నారు. ఇంత ముందు రకరకాల తిండి తినేవారు. ఇంత ముందు చిరుధాన్యాలు తినే జనం ఇప్పుడు



చాలా వరకు పాలిష్ బియ్యం కు జనాలు అలవాటు అయ్యారని అన్నారు. పోషకాహార సహిత వ్యవసాయం ఎక్కువ విస్తరణ చేయాలని కోరారు. ఒక మనిషి తినే ప్లేట్ లో కనీసం 5-6 రకాల తిండ్లు మరియు ఎన్నో రకాల పోషకాలు కనిపించాలని సూచించారు. అందు కొరకు రకరకాల పంటలను పండించాలని, వారి కోసం ప్రభుత్వం మరియు మన లాంటి సంస్థలు సహాయం చేయాలని కోరారు. చిరుధాన్యాల తగ్గుదల కారణాలు మరియు వాటి సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలపై నెట్వర్క్ లో సంస్థలు చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, మార్కెట్ వాతావరణంలో మార్పులు రావాలని సభ్యులు కోరారు. చిరుధాన్యాలు పై వచ్చిన కొత్త హుషారును మనం కేవలం చిరుధాన్యాలను పట్టణంలో డబ్బులున్న వాళ్ళ కోసమే కాదు, వెనకబడిన వర్గాలకు, పిల్లలకు అందజేయాలి అన్నారు. త్వరలోనే ఒక డిక్లేరేషన్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించుకున్నారు. అనంతరం చిరుధాన్యాల భోజనం తో సమావేశం ముగించుకున్నారు.

## సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్నికి జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ, ఎమ్మార్వో లను సర్వే నిర్వహించేందుకు ఏ విధమైన చర్యలను చేపడ్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సహకారంతో కుటుంబసభ్యుల వివరాలను యజమాని ద్వారా ఇచ్చిన





సమాచారంతో సమగ్ర సర్వే నిర్వహించాలని అన్నారు. సమగ్ర సర్వే చేసిన అనంతరం ఆన్లైన్ లో నమోదు చేసే ముందు వివిధ ఆన్లైన్లో సెంటర్లకి ఇచ్చి తప్పులతడకగా చేయకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, అధికారులకు సూచించారు. గతంలో ప్రజా పరిపాలనలో ఇలాంటి సమస్యలే తలెత్తయని గుర్తుచేశారు. కుటుంబ సభ్యుల వివరాలను గోప్యంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాజ్ బాబా, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, మండల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటీసీ లు, గ్రామాల వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న రైతు సమస్యలపై బీఆర్ఎస్ ధర్నా

### మండలానికి రానున్న మాజీ మంత్రి హరీష్ రావు

### గణపురంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 6:**

ఈ నెల 9న రైతు సమస్యలపై మండల కేంద్రమైన కొల్చారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి ధర్నా చేయనున్నట్టు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రకటించారు. స్థానిక బస్టాండ్ వద్ద బుధవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని ఘనపురంలో ఈనెల 9న తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ముఖ్య అతిథిగా వస్తారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ధాన్యం తూకం, 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటి సమస్యలపై రైతులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామన్నారు. రైతులు అధిక సంఖ్యలో వచ్చి ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు కోనాపురం సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, కోరబోయిన కాశీనాథ్, కొమ్ముల యాద గౌడ్, చిట్యాల యాదయ్య, పోతంశెట్టిపల్లి గౌరీ శంకర్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మనోహర్, పాండురి వెంకటేశం.

## భక్తితోనే మానవ జన్మకు ముక్తి

### పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 06 :**



భక్తితోనే మానవ జన్మకు మోక్షం కలుగుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో లలితాదేవి వైభవం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లలితాదేవి వైభవం కార్యక్రమంలో పాల్గొని ప్రవచనాలు అందించారు. మానవుని జీవితం అతి పవిత్రమైనదని,గొప్పలకు పోయి ఆ పవిత్రమైన జీవితాన్ని మానవుడు నరక ప్రాయంగా మార్చుకుంటున్నారన్నారు.గతాన్ని,భవిష్యత్ ను వదిలిపెట్టి వర్తమానంపై దృష్టి పెట్టి బంగారు జీవితాన్ని కొనసాగించాలన్నారు. ప్రస్తుతం అనేది భగవంతుడు మానవునికి ఇచ్చిన గొప్ప వరమని దాన్ని పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. భగవంతుడు ఎక్కడో కాదు మన ఒంట్లోనే ఉన్నాడని దానిని అందరూ గుర్తించాలన్నారు. భగవంతుని దర్శన కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి విలువైన



సమయాన్ని వృధా చేసుకోవద్దని, నారాయణఖేడ్ లోని అన్ని దేవతా మూర్తుల ఆలయాలు ఉన్నాయ అన్నారు. అయితే ఎదుటి వ్యక్తి మంచి కోసం ప్రయత్నం చేసే విధంగా మానవుని ఆలోచనలు ఉండాలన్నారు. శాకాహార జీవితాన్ని గడపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాకా గరికపాటి నరసింహారావు స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, లలిత వైభవం ట్రస్ట్ వ్యవస్థాపకులు మలమంచి మోహన్ జోషి, లీఫ్ ఆర్టిస్ట్ శివ కుమార్ లోతో కలిసి ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. అంతకముందు నారాయణఖేడ్ పట్టణంలో భవాని ఆలయం వద్ద రంగస్థలం పీఠాధిపతి మాధవానంద సరస్వతి చేత శివపార్వతుల కళ్యాణం, రుద్రచండీ హోమం కార్యక్రమాలు నిర్వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం బాధ్యులు,నారాయణఖేడ్ పట్టణ మహిళలు, జిఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుర్రపు మచ్చేందర్, పత్రి రామకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూర్ "బి" గ్రామంలో ప్రారంభమైన కులగనణ, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

### ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

### మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనణ, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలం కోత్తూరు బి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై సర్వేను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే కు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ సర్వే తో రాష్ట్ర ప్రజలందరి ఆర్థిక స్థితిగతుల అంచనాతో పాటు అన్ని విధాల లబ్ది చేకూరుతుందన్నారు. బీసీ కుల గణనతో కులాల వారీగా బీసీలకు రాజకీయ అవకాశాలు అధికమవుతాయన్నారు. సమగ్ర సర్వేలో సేకరించిన సమాచారాన్ని గుప్తంగా ఉంచబడుతుందని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో జహీరాబాద్ మండల ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , తాజా మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ఝరాసంగం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనఖీ చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్ రావు ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్బంగా వారు ఆసుపత్రి లో గల స్టాక్ రిజిస్టర్లను, వైద్య సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఆసుపత్రి లో రోగుల సంఖ్యను, రోగులకు అందిస్తున్న ట్రీట్మెంట్స్ మరియు మెడిసిన్ సప్లై గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమం తప్పకుండ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాజ్ బాబా, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, బి అర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దివంగత మాజీ గోపా అధ్యక్షులు ( 1999 - 2001 ) కాండ్రేగుల నాగేశ్వర రావు గారి 6వ వర్థంతి




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 06:**

బుధవారం రోజున సాయంత్రం 6 గంటలకు దివంగత మాజీ గోపా అధ్యక్షులు( 1999 - 2001 ) కాండ్రేగుల నాగేశ్వర రావు గారి 6వ వర్ధంతి కార్యక్రమం ఎస్ ఆర్ శంకరన్ ఐ ఏ ఎస్ అకాడమి ఆర్ టి సి యెక్స్ రోడ్ లో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జీ వి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రాఘునాద్ గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రాం మోహన్ గౌడ్, డాక్టర్ గోపగాని ఆనంద్ గౌడ్, చెక్కిల్ల మధుసూదన్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు యల్మకంటి మీరయ్య గౌడ్, మాదు సైదులు గౌడ్ లు పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది.

## నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**సుల్తానాబాద్,వెలుతురు, నవంబర్ -06:**
జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి, భూపతి పూర్ , ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అండతో బీఆర్ఎస్ కార్పొరేటర్ నాలా కబ్జా...

### కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య...



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్. 6**
స్థానిక 46వ డివిజన్ పరిధిలోనిఅడ్డగుంట మత్తడిఆనుకొని ఉన్న నాలానుమాజీ ఎమ్మెల్యే కోరుకంటీ చందర్.అండతో బీ.ఆర్.ఎస్,కార్పొరేటర్ పెంట రాజేష్ కబ్జా చేసి,ఫంక్షన్ హాల్ నిర్మించారు. బుధవారం, కాంగ్రెస్,పార్టీ46వ డివిజన్,కార్పొరేటర్ పాతపెల్లి లక్ష్మీ ఎల్లయ్య, మాట్లాడుతూ దాదాపుగా గత 50సంవత్సరాలుగా అడ్డగుంట పల్లిలో ఉన్న మత్తడిని ఆనుకొని ఉన్న నాలాను బీఆర్ఎస్ కార్పొరేటర్ పెంట రాజేష్, మాజీ ఎమ్మెల్యే చందర్, అండదండలతో కబ్జా చేసి, నిలదీసిన మహిళలను గతంలోనే బెదిరించగా, నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అక్రమ కట్టడాలపైకూల్చి వేయాలని జిల్లా అదనపు కలెక్టర్, పలుమార్లు నోటీసులు జారీ చేయగా,వాటిని లెక్కచేయకపోవడంతో మున్సిపల్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఆ ఫంక్షన్ హాలును కూలగొట్టడం జరిగింది. ఆ నాలా కబ్జాకు గురైందని గతంలోనే మున్సిపల్ ఆఫీసులో ఎన్నోమార్లు ఫిర్యాదులు కూడా చేశామని,అదికబ్జాకు గురవడంతో వర్షాకాలంలో సమీప ఇళ్లల్లోకి మోకాలలోతు నీళ్ళువచ్చి, నానా తిప్పలు పడ్డఘటనలు అనేకమని,ఇప్పటికైనాఅధికారులుకబ్జాచేసినఆ ఫంక్షన్,హాలును కూలగొట్టడం అభినందనీయమని, అధికారులు, శ్రద్ధచూపినాలాను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకుప్రయత్నం చేయాలని,ఇవే కాక చందర్,పెంట రాజేష్, అధికారం ఉన్నన్ని రోజులు ప్రజల సమస్యలను, పరిష్కరించకపోను, ప్రభుత్వ, సింగరేణి,సంస్థ స్థలాలనుకబ్జాలు చేసి,అనధికారికంగా ఫంక్షన్,హాళ్లను ఏర్పాటుచేశారని, త్వరలోవాటిపై కూడా సంభందిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, కబ్జాలుచేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్చరి క్రీడాకారుడిని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, వెలుతురు,నవంబర్ -06:**
జాతీయ స్థాయి ఆర్చరీ క్రీడలకు ఎంపికైన సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అభినందించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నవంబర్ 4న జరిగిన 68వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ ఆర్చరీ పోటీలలో పాల్గొన్న సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ అండర్ 17 బాయ్స్ కాంపౌండ్ విభాగంలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. గుజరాత్ రాష్ట్రం నాథ్యాడ్ లో నవంబర్ 11, 12 తేదీలలో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు మన పెద్దపల్లి జిల్లా విద్యార్థి ఎంపిక కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల ఫోన్ కాల్స్

### ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారు విశ్రాంత ఉద్యోగులే ఎక్కువ

### సీనియర్ సిటిజన్ లను అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం




**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 6:**
సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తిరికలేకుండా గడిపిన ఉద్యోగులు, వ్యాపారులు. వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారు. మాట కలిపేవారి కోసం ఆశగా ఎదురు చూస్తూ కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుంటారు. ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ భయపెడుతున్నారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారు. దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం లో భాగంగా డిజి, షికా గోయల్ మేడమ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈరోజు ఏన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథులు హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహనా ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ. ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్దమొత్తంలో డబ్బుండే అవకాశముంది. ఉన్నతాధికారులైతే పించను కూడా భారీగానే ఉంటుంది. పైగా వీరి పిల్లలు చాలావరకు విదేశాల్లో ఉంటారు. ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారు. బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుంది కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు అన్నారు. స్టాక్ మార్కెట్, హెూంలోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హెూమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తూనారు అన్నారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి. తెలియని సంబర్ల నుంచి పోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలి అని సూచించారు. సీనియర్ సిటిజన్ల కోసం కొన్ని ముఖ్యమైన భద్రత భద్రతా సూచనలు.. క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్‌లు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులను మాయ చెప్తారు ఎవ్వరికి చెప్పకూడదు. ఉచిత బహుమతులు/బహుమతులు/తక్కువ ధరకు మందులు/కార్డ్‌ను అందిస్తామనే నెపంతో మాయమాటలు చెప్పి కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలిస్తారు జాగ్రత్త గా ఉండాలి. సీనియర్ సిటిజన్‌లు బీమా పథకాలను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తారు, సైబర్ నేరగాళ్ళు బాధితుడిని పాలసీలను చేయమని చేయమని ఒప్పించి, చివరకు బాధితుడిని మోసం చేస్తారు. సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడు. ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారు. సైబర్ నేరగాళ్ళు వృద్ధులను స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారు. బ్యాంకులు, సంస్థలు, ఆధార్, పేటియం మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నాం అని ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారు సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకొండి. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవు. కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు. తమ పిల్లలు వతర కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్ లో పెడుతుంటారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారు. మీకు తెలియకపోతే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం మానుకోండి తెలిసిన నమ్మదగిన వెబ్‌సైట్‌లను మాత్రమే సందర్శించండి తెలియని వెబ్ సైట్ ల నుండి డౌన్‌లోడ్ చేయడం లేదా తెలియని వెబ్ సైట్ నుండి లింక్ లను ఓపెన్ చేయడం మానుకోండి. లాటరీ, ఆఫర్‌లు ఉచిత గిఫ్ట్ లపై అనుమానం కలిగి ఉండండి జాగ్రత్తగా లింక్ లు క్లిక్ చేయండి. ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోండి. సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి, ప్రైవేట్ వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్‌గా ఆన్‌లైన్‌లో భాగస్వామ్యం చేయవద్దు.( ఫోన్ నంబర్, చిరునామా మొదలైనవి,) మీరు మీ కంప్యూటర్‌ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ మొబైల్‌ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్/పిన్/పాస్‌వర్డ్/వేలిముద్రను కలిగి ఉండండి. ఏవైనా సందేహాలు ఉంటే, మీ ఆన్‌లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి మరియు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి. రుణాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు తీసుకున్నా. వీడియోలతో బ్లాక్ మెయిల్ చేసినా, జాబ్ ఫ్రం హెూం, ఇతర సైబర్ మోసలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నిందితులను పట్టుకునే అవకాశాలుంటాయని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

### లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి

### నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

### శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ -06:**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ , నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం ,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ వకిల్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో పాలకులు, అధికారులు ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 6:**
అభివృద్ధి పేరుతో పాలకులు, అధికారులు ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓ వైపు రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి అధికారులు, పర్మిషన్ లేవంటూ కార్పొరేషన్ అధికారులు మూకుమ్మడిగా చేపడుతున్న కూల్చి వేతలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు బుదవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో బైటాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్, మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో చాలా వరకు పర్మిషన్ లేకుండానే ఇళ్లను, ఫంక్షన్ హాల్ లను నిర్మాణం చేపట్టి నడిపించడం జరుగుతుందని తెలిపారు. పర్మిషన్ లేనివాటికి ఫెనాల్టి వేయడం, ఎక్కువ రుసుముతో పర్మిషన్ ఇవ్వడం చేయాలి తప్పా ఇలా ఆస్తినష్టం కలిగేలా కూల్చి వేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.అలాగే రోడ్డు వెడల్పు పేరుతో ఎంతో మంది చిరు, వ్యాపారులను రోడ్డున పడవేసి వారందరి మరోచోట వ్యాపారాలకు అవకాశం కల్పించ కుండా ఒక ఆరుగురికి మాత్రం తాత్కాలిక షెడ్డులను వేయించా రని,అలాగే మిగతా వారికి కూడా షెడ్డులనునిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు చెప్పారని అధికారులు సైతం ఏది ఆలోచించకుండా కూల్చివేతలు చేయడం సరికాదని అన్నారు. పాలకుల చేతుల్లో అధికారం ఇవ్వాళ్ళఉంటుంది రేపు పోతుందని కానీ చివరకు బలయ్యేది అధికారులే అన్నది గుర్తు పెట్టుకో వాలని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని ఇపుడు అధికారం ఉందని ప్రజలను ఇబ్బందులుపెట్టే పనులు చేస్తే మునుముందు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## చెత్త రవాణా చేసేటప్పుడు కింద పడకుండా తగు చర్యలు తీసుకోవాలి,

### జిల్లా కలెక్టర్ అరుణశ్రీ.

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 6:**



చెత్త రవాణా చేసేటప్పుడు కిందపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుద్ధ్య వాహనాల డ్రైవర్లకు అదనపు కలెక్టర్, పలుమార్లు నోటీసులు స్థానిక సంస్థలు, కమిషనర్,ఎఫ్ ఎ సి అరుణ శ్రీ,ఆదేశాలు జారీచేశారు. రామగుండంనగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్యవాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించిపలు సూచనలు చేశారు. తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడంతోపాటు వాహానాల కంపార్ట్మెంట్‌ల నుండి బయటకు రాకుండా పైన కవర్,కప్పి ఉంచాలని అన్నారు. సమయపాలన పాటిస్తుండడంతో పాటు100 శాతం ప్రతి ఇంటినుండిచెత్త సేకరించాలని అన్నారు.పారిశుద్ధ్య వాహనాలకు చెత్త ఇవ్వకుండాబయట పడవేసేవారికి జరిమానా విధించాలని అన్నారు. ఈ సమావేశంలోనగర పాలకసంస్థ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగభూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు.

## క్రీడా సమీక్ష సమావేశం లో తగు సూచనలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 6:**
తెలంగాణలో నూతన క్రీడావిధానం రూపకల్పన,స్పోర్ట్స్ హబ్, సీఎంకప్, ఇతర అంశాలపైన,బుధవారంహైదరాబాదులో, నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,తమ అభిప్రాయాలు తగు సూచనలు చేశారు. మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు అంతర్జాతీయ క్రీడారంగంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా సమగ్ర క్రీడా విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతీసుకుంటున్న సందర్భంగా, ముఖ్యమంత్రి,కి ధన్యవాదాలు. ప్రతిభావంతులైన యువకులను గుర్తించి వారి చదువుకు ఆటంకంకలగకుండా జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి,ని కోరారు.ప్రతిపాదిత క్రీడా విధానం ఈ దిశలో దశలనుకలిగి ఉండాలి.భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, రాష్ట్ర యువత ఆసక్తిని కనబరిచే క్రీడలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలి. సంబంధితఅధికారులు ఎంఓయూల ద్వారా విదేశాల్లోని యూనివర్సిటీలతో పాటు కోచ్‌ల మద్దతును పొందవచ్చు. ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేసే విధానాన్ని అధ్యయనం చేసి సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులకు ఆ విదంగా ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగింది . తెలంగాణకు చెందిన క్రీడాకారులు 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే, ఈ సందర్భంగా వివరించడం జరిగింది. దీనికిముఖ్యఅతిథులుగా జయశ్ రంజన్, మహేష్ గౌడ్,జితేందర్ రెడ్డి.స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు...



## ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు

### విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా మూడు రోజులు నిరసనలు : వైఎస్ షర్మిల

**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు) :**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే ప్రజలకు చుక్కలు చూపిస్తుందని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం విజయవాడలో ధర్నాకు దిగి లాంతర్లు చేతపట్టి వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నందుకు నిరసనగా మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. ఇది హై ఓల్టేజీ షాక్ కాకపోతే ఏమిటి అని ప్రశ్నించారు. ఈనెల నుంచి ఆరు వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. మరో 11 వేల కోట్ల రూపాయల భారం కూడా త్వరలోనే ప్రజలపై మోపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొత్తం 17 వేల కోట్ల రూపాయలను ప్రజల నుంచి విద్యుత్ ఛార్జీల పేరుతో వసూలు చేయబోతున్నారన్నారు. "ప్రజలు ఏం పాపం చేశారు.. మీకు ఓట్లు వేసి గెలిపించడమే పాపమా" అంటూ నిలదీశారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారని... 35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని, 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని నాడు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వంపై ఇన్ని మాటలు మాట్లాడిన చంద్రబాబు.. నాలుగు నెలల్లోనే 17వేల కోట్ల భారం ప్రజలపై ఎలా మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం "నాలుగు రూపాయలకు కొనాల్సిన కరెంటును 9 రూపాయలకు జగన్ కొన్నారని మీరే చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఇన్ని తప్పులు చేస్తే.. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ఆ ప్రభుత్వం తప్పులు చేస్తే.. విచారించి వారిని శిక్షించాలే గానీ, ప్రజలపై భారాలు మోపడం ఏమిటి. నిత్యావసర వస్తువులు పెరిగాయి. వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితులలో ప్రజలపై ఇన్ని వేల కోట్లు భారం మోపడం తగునా. పదేళ్లుగా మన ఎంపీలు అందరూ బీజేపీకే ఊడిగం చేస్తున్నారు. మరి ఏపీ ప్రజలకు కష్టం వస్తే.. బీజేపీ ఎందుకు ఆదుకోవడం లేదు. సెంట్రల్ ఈ.ఆర్.సీ మీ చేతుల్లోనే ఉంది కదా.. విద్యుత్ భారాలు లేకుండా చేయలేరా. ప్రత్యేక హెూదా నుంచి అన్ని వెన్నుపోట్లే... అన్నీ మోసాలే బీజేపీ చేసింది. ఇప్పుడు 17 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుంటే.. బీజేపీ ఏం చేస్తోంది. ఇంత అన్యాయం జరుగుతున్నా చంద్రబాబు ఎందుకు కేంద్రాన్ని నిలదీయరు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలను రోల్ బ్యాక్ చేయాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. ఆరు వేల కోట్ల రూపాయల విద్యుత్ వసూళ్లకు ఈ.ఆర్.సి కి చంద్రబాబు అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఈ నిర్ణయాలను మొత్తం చంద్రబాబు ఉపసంహరించుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడటం గర్వంగా ఉంది

### కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పురందేశ్వరి



**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు):**

ఆస్ట్రేలియా జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ పలు అంశాలను ప్రస్తావించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సీపీఎ) సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో చేపడుతున్న సానుకూల, ఖచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సదస్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని వెల్లడించారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్ చర్చల్లో పాల్గొంటామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. కాగా.. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగే 67వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్(సీపీసీ)లో పాల్గొనేందుకు కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం (నవంబర్ 2) బయలుదేరి వెళ్లారు. ఈ కాన్ఫరెన్స్‌లో 50కిపైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.. అలాగే మన దేశం నుంచి ఎంపీ పురందేశ్వరి హాజరయ్యారు. మహిళల సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపు తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు. ఆస్ట్రేలియాలో జరిగే ఈ సమావేశాల్లో పాల్గొని తిరిగి నవంబర్ 11న ఎంపీ పురందేశ్వరి తిరిగి స్వదేశానికి రానున్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలుగా, బీజేపీ సభ్యత్వ నమోదుకు సంబంధించి కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ పురందేశ్వరిని ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈనెల 2న ఆస్ట్రేలియాకు వెళ్లిన పురంధేశ్వరి 10వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే సమావేశాల్లో పాల్గొని తిరిగి 11న మన దేశానికి చేరుకోనున్నారు. అలాగే ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా నవంబర్ 3న ఆస్ట్రేలియాకు వెళ్లారు. 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ)లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం సిడ్నీ నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎన్‌ఆర్‌ఐలు ఎయిర్‌పోర్టులో స్పీకర్‌కు ఘనస్వాగతం పలికారు. అయ్యన్న వెంట కుమారుడు చింతకాయల రాజేశ్, శాసనసభ కార్యదర్శి ప్రసన్నకుమార్ సూర్యదేవర ఉన్నారు.

# 23వేల కోట్లకు చేరిన అప్పు

**విజయవాడ, నవంబర్ 6 ( వెలుతురు) :**

రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చే ప్రక్రియలో భాగంగా.. అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. ప్రభుత్వాని కి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటివరకు ఆరుసార్లు రూ. 20,000 కోట్ల అప్పు కోసం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా ఈనెల 29న నిర్వహించిన సెక్యూరిటీస్ వేలంలో మరో రూ. 3,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) వేలం వేసింది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్‌బీఐ వాటిని విక్రయించింది.

జూన్ 11న రూ.2,000 కోట్లు..: కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జూన్ 11న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (రూ.500 కోట్లు, రూ.500 కోట్లు, రూ.1,000 కోట్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.500 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్ల, రూ.1,000 కోట్ల విలువ చేసే ఒక సెక్యూరిటీ బాండ్ రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.500 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.500 కోట్ల బాండు 19 ఏళ్లు, రూ.1,000 కోట్ల బాండ్ 21 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జూన్ 25న రూ.2,000 కోట్లు..: జూన్ 25న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 11 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 2న రూ.5,000 కోట్లు..: జులై 2న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 5,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున ఐదు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే ఐదు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి



రూ.1,000 కోట్ల బాండు 9 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, మూడు రూ.1,000 కోట్ల బాండు17 ఏళ్లు, నాలుగో రూ.1,000 కోట్ల బాండు 21 ఏళ్లు, ఐదో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 16న రూ.2,000 కోట్లు..: జులై 16న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పునకు ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 16 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 19 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 30న రూ. 3,000 కోట్లు..: జులై 30న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 25 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

ఆగస్టు 27న రూ. 3,000 కోట్లు..: ఆగస్టు 27న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 17 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 22 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

అక్టోబర్ 1న రూ.3,000 కోట్లు..: అక్టోబర్ 1న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 14 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

అక్టోబర్ 29న రూ.3,000 కోట్లు..: అక్టోబర్ 29న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 19 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 23 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

# ఎగిరిపోదాం విదేశాలకు




**న్యూఢిల్లీ,నవంబర్ 6 ( వెలుతురు) :**

ఉన్నత చదువు, ఉద్యోగం, ఉపాధి పేరుతో మన దేశం నుంచి ఏటా లక్షలాది మంది విదేశాలకు ఎగిరిపోతున్నారు. ఒకసారి విదేశాలకు వెళ్లిన వారు తిరిగి భారత్‌కు రావడం ఇంచుమించు జరగడం లేదు. ప్రపంచంలో అతి పెద్ద విదేశీ వీసా భాగస్వాములుగా భారతీయులు నిలుస్తున్నారు. విద్యార్థులు, వృత్తి నిపుణులు అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వీసాల కోసం క్యూలు కడుతున్నారు. అధిక సంపాదన కలను నెరవేర్చుకోవడమే తమ జీవిత లక్ష్యంగా చాలామంది ఉన్నారు. విదేశాల్లోని మంచి కాలేజీలు, యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తే కెరీర్ అవకాశాలు మెండుగా ఉంటాయన్న ఆశతో పెద్దయెత్తున ప్రతి ఏడాది విద్యార్థులు విదేశాలకు క్యూ కడుతున్నారు. దీనికి లక్షల రూపాయలు ఖర్చవుతున్నా తల్లిదండ్రులు కూడా వెనుకడుగు వేయడం లేదు. వీసా వస్తే చాలు లాటరీ కొట్టినంతగా సంబర పడిపోతున్నారు. ఈ ఏడాది మన దేశం నుంచి సుమారు 18 లక్షల మంది విద్యార్థులు విదేశాల్లో చదువుల కోసం వెళ్లగా, వీరు ఖర్చు చేసిన మొత్తం 80 బిలియన్ డాలర్లు.

వీసాలు.. అవకాశాలకు ముఖ ద్వారాలు: వీసాలు కేవలం ప్రయాణానికి నిర్దేశించిన ప్రామాణిక పత్రాలు కాదు.. అవి అవకాశాలకు ముఖద్వారాలు. పెద్దగా చదువుకోని వారు, నిరక్షరాస్యులు ఉపాధి కోసం గల్ఫ్ బాట పడుతున్నారు. యూఏఈ, ఖతార్, సౌది అరేబియా, కువైట్, ఒమన్, దుబాయ్‌లకు నిత్యం వేలాది మంది కార్మికులు, శ్రామికులు ఉపాధి కోసం వెళ్తున్నారు. ఇప్పటికే ఆయా దేశల్లో సుమారు 1.3 కోట్ల మంది భారతీయులు పనిచేస్తున్నారు. అలాగే విదేశాల్లో ఉండే మన దేశ రాయబారులు సైతం తమ పిల్లలను అక్కడే చదివించడానికి ఇష్టపడుతున్నారు. ఉద్యోగ నిర్వహణలో భాగంగా వారు భారత్‌కు తిరిగి రావాల్సి ఉన్నా, తమ పిల్లలను మాత్రం అక్కడే ఉంచేస్తున్నారు.

రికార్డు స్థాయిలో అమెరికా వీసాలు: వీసా వచ్చిందంటే మాకు హక్కు వచ్చినట్టేనని ఇక్కడి వారు భావిస్తున్నారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల కారణంగా వీసా ప్రక్రియను తాత్కాలికంగా ఆపివేయడంతో ఎన్నికలు ఎప్పుడవుతాయా అని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అమెరికా 2023లో రికార్డు స్థాయిలో ఎన్నడూ లేనంతగా 1,40,000 విద్యార్థి వీసాలు మంజూరు చేసింది. వీటికి 3,80,000 ఉద్యోగ వీసాలు అదనం. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్ వరకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. ధనిక, శ్రేయస్సు దేశంగా పేరొందిన అమెరికా, యూకేలపై అన్ని వర్గాల వారు పరుగులు తీస్తున్నారు. సెప్టెంబర్‌లో యూఎస్ యూనివర్సిటీలకు పెద్దయెత్తున భారతీయ విద్యార్థులు తరలివెళ్లారు.

భారత దేశ పౌరసత్వానికి గుడ్‌బై: క్రమంగా మన దేశ పౌరసత్వాన్ని వదులుకుని విదేశాలకు వెళ్తున్న వారి సంఖ్య పెరుగుతున్నది. 2022లో 2,25,620 మంది తమ పౌరసత్వాన్ని త్యజించగా, 2023లో ఈ సంఖ్య కొద్దిగా తగ్గి 2,16,219గా నమోదైంది. అదే సమయంలో 1,000 మంది శరణార్థులకు మన దేశ పౌరసత్వం లభించింది. వీరిలో చాలామంది పాకిస్థాన్‌కు చెందిన వారే. అలాగే ఎలాంటి పన్నుల జంజాటం లేని యూఏఈ లకు వెళ్లే ఉద్యోగులు, నిపుణుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఇక వీరే కాకుండా మన దేశ రాజకీయ భావజాలం నచ్చని వారు, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించే ఖలిస్థాన్ అనుకూలురు వంటి వారు కూడా కెనడా, యూకే లాంటి దేశాలకు వెళ్లి అక్కడి నుంచే నేరుగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇలా ఉండగా, అధికారికంగా తమ దేశాలకు వచ్చే విదేశీయుల కన్నా అనధికారికంగా వచ్చే శరణార్థులు, వలసవాదుల సంఖ్యే కొన్ని అగ్రదేశాల్లో ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే ఇటీవల అమెరికా అక్కడ అనధికారికంగా, వీసా గడువు ముగిసినా అక్కడే ఉన్న కొందరు భారతీయులను ప్రత్యేక విమానాల్లో మన దేశానికి పంపేసింది.

భారత్‌కు నష్టమా?: మన దేశం నుంచి విదేశాలకు వెళ్తున్న వారి కారణంగా దేశ వార్షిక జీడీపీ 0.5 శాతం తగ్గుతున్నట్టు అంచనా. మన దేశంలో నిపుణులు, మేధావులకు కొరత లేదని.. ప్రతి ఏడాది లక్షల మంది విదేశాలకు వెళ్తున్నా.. అంతకు నాలుగైదు రెట్ల మంది నిపుణులు తయారవుతున్నారని, పైగా విదేశాలకు వెళ్లిన వారి ద్వారా మనకు విదేశీ మారకద్రవ్యం పెద్దయెత్తున వస్తున్నట్టు కొందరు మేధావులు చెబుతున్నారు. అయితే ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇలా నిపుణులు, మేధావులను కోల్పోవడం మంచిది కాదని మరికొందరు సూచిస్తున్నారు.

# తెల్ల బంగారం ధర పతనం

**పార్వతీపురం నవంబర్ 6 ( వెలుతురు) :**

జిల్లాలో పత్తి రైతులు చిత్తవు తున్నారు. మద్ధతు ధర లభించక విలవిల్లాడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండిం చిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది. గతంలో ఏటా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టేది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో సాలూరు ఎఎంసి యార్డులో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే అవకాశం వుండేది. అయితే గత కొంతకాలంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చేతులెత్తేసింది. దీంతో రైతులు అనివార్యంగా ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకో వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ, కొమరాడ, పార్వతీపురం, బల్జిపేట, కురుపాం, పాలకొండ, సీతంపేట మండలాల్లో సుమారు 12వేల ఎకరాల్లో పత్తి సాగతువుంది. దిగుబడి సుమారు 20వేల క్వింటాళ్ల వరకు ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.అందని ద్రాక్ష లా మద్దతు ధరపత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందని ద్రాక్ష లా మారింది. పొడవు గింజ పత్తి క్వింటాలుకు రూ.7500, పొట్టి గింజ పత్తి రూ.7120కు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాపారులు నాణ్యతపై రకరకాల కారణాలతో పత్తి క్వింటాకు రూ.6200 నుంచి రూ.6400 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకటనలకే పరిమితమైంది. రైతుల కాయకష్టం దళారుల బోజ్యం గా మారింది.పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితిరైతులు ప్రస్తుతం పత్తి ఏరివేత పనుల్లో వున్నారు. మొదటి విడత ఏరివేత అయిన తరువాత అమ్ముకోవాల్సిన పరిస్థితి వుంది. ఎకరా పత్తి సాగుకు రైతులు సుమారు రూ.25వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. దుక్కి నుంచి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు, పండించిన తర్వాత ఏరివేత, రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎకరా భూమిలో నాలుగు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి అవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ధర ప్రకారం చూస్తే రైతులు పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం మద్దతు ధర లభిస్తే ఎకరానికి రూ.5వేల నుంచి రూ.పదివేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మద్దతు ధర లభించక పోతే తమ కష్టం దళారీల పాలయినట్లేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాటన్ జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కురామభద్రపురం మండలంలోని ముచ్చర్లవలస గ్రామంలో నందిని కాటన్ జిన్నింగ్ మిల్లు వుంది. గత కొన్నేళ్లుగా ఈ మిల్లు యాజమాన్యం పత్తి రైతులను అడ్డగోలుగా దోపిడీ చేస్తోంది. వ్యవసాయ, మార్కెటింగ్, సిసిఐ అధికారులు జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై రైతులకు మద్దతు ధర అందకుండా చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం వరకు సాలూరు ఎఎంసి యార్డ్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేది. అయితే గత రెండేళ్లుగా సిసిఐ కొనుగోలు కేంద్రం జిన్నింగ్ మిల్లు వద్దనే ఏర్పాటు చేసి రైతులను దోపిడీకి గురి చేస్తోంది. మన్యం జిల్లాలో పత్తి సాగు చేస్తున్న సుదూర మండలాలైన పాలకొండ, సీతంపేట, భామిని,కొమరాడ, కురుపాం నుంచి కూడా పత్తిని జిన్నింగ్ మిల్లు వద్దకే తీసుకొచ్చిఅమ్ముకోవాల్సినపరిస్థితిని అధికారులు కల్పిస్తు న్నారు. 50 నుంచి వంద కిలోమీటర్ల దూరం నుంచి పత్తిని రైతులు తీసుకురావడం కష్టమైన పనిగా భావిస్తున్నారు. దీంతో నష్టానికైనా వ్యాపారులకే తెగనమ్ముకొంటున్నారు. జిన్నింగ్ మిల్లు యజమాని కూడా కమిషన్ ఏజెంట్లను నియమించుకుని గ్రామాల్లో రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.



https://epaper.velthuru.com
గురువారం 07 నవంబర్ 2024

# వెలుతురు



cinema

## కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సాయి దుర్గతేజ్



కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటుడు సాయి దుర్గ తేజ్ దర్శించుకున్నారు. అలిపిరి నడక మార్గం గుండా తిరుమల చేరుకున్న సాయి దుర్గ తేజ్.. బుధవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి.. పట్టువస్త్రంతో సత్కరించారు. మరోవైపు అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇవాళ తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కాగా, సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం 18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది.





## అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్(2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచారణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.


## మూడు భాగాలుగా 'రామాయణ'

### మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి

రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.



## మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు







ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వహాకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల

### పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లోస్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటున్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. ఎన్నెల్లు తిరిగొచ్చే మాకళ్ళకు..' అని పాడుకుంటూ గూడెం ప్రజానీకం సంబరాలు చేసుకున్న చందాన.. డైనమిక్ డైరెక్టర్ 'వై.వి.ఎస్.చౌదరి'గారి దర్శకత్వంలో మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ ' సంస్థ.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మా కథానాయకుడైన 'నందమూరి తారక రామారావు'కి ఇంతటి అత్యద్భుతమైన స్పందన మరియూ ప్రశంసలు అందుతున్న సందర్భంలో.. మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థ.. ఆనందంతో ఉప్పొంగిపోతూ.. వారందరికీ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది. 'భువి' నుంచి వీరందరి ఆశీస్సులతో పాటు.. 'దివి' నుంచీ విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారు, 'నందమూరి హరికృష్ణ'గారు, 'నందమూరి జానకిరామ్'గార్ల ఆశీస్సులు.. మా కథానాయకునికి, మా సంస్థకి ఎప్పటికీ లభిస్తూనే ఉంటాయి.




## కోర్టు మెట్లు ఎక్కిన మరో సెలబ్రిటీ కపుల్స్



ఈ మధ్య కాలంలో సెలబ్రిటీ కపుల్స్ డైవర్స్ సినీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక సౌత్ ఇండియాలోని చిన్న ఇండస్ట్రీ నుండి వచ్చి పాన్ ఇండియా వైడ్‌గా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఓ హీరో ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. విడాకుల విషయం కాకున్నా ఆ సెలబ్రిటీ కపుల్ కోర్టుకి వెళ్లి వింతండవాదం చేశారు. ఆ స్టార్ హీరోతో పాటు ఆమె కూడా మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. ఇంతకీ ఆ సెలబ్రిటీ కపుల్ ఎవరు.. వారి మధ్య ఏమైందంటే.. 'కెజిఎఫ్' సినిమాతో దేశ వ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కన్నడ స్టార్ హీరో 'యశ్'. అతని భార్య రాధికా పండిట్ కూడా హీరోయిన్ గా మంచి పేరు సంపాదించుకుంది. అయితే వీరిద్దరూ తాజాగా కోర్టు మెట్లెక్కారు. కానీ.. అది విడాకుల విషయమో, మరో గొడవో కాదు జస్ట్ యాడ్ కోసం. యశ్ లాయర్ ఒక ప్రముఖ ఆయిల్ కంపెనీ కోసం ఒక ప్రకటన చేశారు. ఇందులో యశ్ వైఫ్ రాధికా పండిట్ మోసపోయిన కస్టమర్ పాత్రలో నటించింది. కాగా కంపెనీ యొక్క నిజమైన వంట నూనెను నిరూపించడానికి యశ్ వాదించాడు. ఈ రియల్ లైఫ్ కపుల్ రీల్ లైఫ్ లో కూడా కలిసి నటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. మరోవైపు యశ్.. తదుపరి చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి, కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో ఒకరు హీరోయిన్‌గా నటించే ఛాన్సెస్ ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ నిమిత్తం భారీ సెట్లు వేశారు. అది కూడా ఫారెస్ట్ భూమిలో. ఇదే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. యష్ నటిస్తున్న ఈ 'టాక్సిక్' మూవీ చిత్రం కొన్ని రోజుల క్రితం బెంగళూరులోని HMT ల్యాండ్స్‌లో ప్రారంభమైంది. ఇక్కడ భారీ సెట్‌ను వేశారు మేకర్స్. అయితే ఈ సినిమా షూటింగ్ కోసం ఆ భూమిలో చెట్లన్నీ నరికేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వాధికారులు అక్కడ దిగారు.

## బిగ్‌బాస్ హౌస్ నుంచి బయటకొచ్చిన గంగవ్వ..?

### ఆరోగ్య కారణాలతో సెల్ఫ్ నామినేషన్




బుల్లితెర ప్రేక్షకుల ఫేవరేట్ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 రసవత్తరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తొమ్మిది వారాలు కంప్లీట్ చేసుకున్న ఈ షో పదో వారంలోకి ఎంటర్ అయ్యింది. ఇక ఈ వారం నామినేషన్స్ కూడా రసవత్తరంగా సాగుతున్నాయి. ఇక ఈ వారం ఏడుగురు నామినేషన్ కంటెస్టెంట్స్ ఉన్నారు. నిఖిల్, పృథ్వీ, యష్మీ, ప్రేరణ, విష్ణుప్రియ, హరితేజ, గౌతమ్ నామినేషన్స్‌లో ఉన్నారు. అయితే ఈ వారం హౌజ్ నుంచి వెళ్లేవారిలో గంగవ్వ కూడా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. గత సీజన్‌లో మెయిన్ కంటెస్టెంట్ గా అడుగు పెట్టిన గంగవ్వ హౌస్ వాతావరణానికి అలవాటు పడలేక పోయింది. దీంతో మధ్యలోనే హౌజ్ నుంచి బయటకు వచ్చింది. అయితే మళ్లీ ఈ సీజన్‌లో వైల్డ్ కార్డు ద్వారా ఎంట్రీ ఇచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇక వచ్చి రాగానే ఫిజికల్ టాస్కులో గెలిచి కంటెస్టెంట్‌లతో పాటు ప్రేక్షకులకు షాక్ ఇచ్చింది గంగవ్వ. అయితే గంగవ్వ వయసు దృష్ట్యా ఫిజికల్ టాస్కులు ,గేమ్స్ లో పార్టిసిపేట్ చేయడంపై దూరం పెట్టాడు బిగ్ బాస్. ఇదిలావుంటే హౌజ్‌లో ఉంటున్న గంగవ్వకు మళ్లీ అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తుంది. ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు తనను ఇబ్బంది పెడుతున్నయంటూ గత శనివారం ఎపిసోడ్‌లో నాగార్జునతో తన బాధ చెప్పుకుంది. ప్రస్తుతం గంగవ్వ పరిస్థితి చూస్తుంటే.. సెల్ఫ్ ఎలిమినేషన్ ద్వారా మళ్లీ హౌస్ నుంచి బయటకు పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ వారం నామినేషన్ అయిన వారిలో ఎక్కువ ఓటింగ్‌తో గౌతమ్ మొదటి స్థానంలో ఉండగా.. నిఖిల్ రెండో స్థానంలో ఉన్నాడు. మరోవైపు యాంకర్ విష్ణు ప్రియ, హరితేజ చివరి రెండుస్థానలతో డేంజర్ జోన్‌లో ఉన్నారు.

## కమర్షియల్ సినిమాలు ఎందుకు చేయడం లేదు..?

### సమంత రియాక్షన్ ఇదే



ఇండియాలో ఉన్న టాప్ సెలబ్రిటీల్లో ఒకరిగా నిలిచింది సమంత . ఈ భామ ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. తెలుగులో ఒక ప్రాజెక్ట్ లైన్‌లో పెట్టిన సామ్ ఇప్పటివరకు స్టార్ యాక్టర్‌తో సినిమా మాత్రం ప్రకటించలేదు. సామ్ ప్రస్తుతం ఆదిత్యారాయ్ కపూర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న రక్త్ బ్రహ్మాండ్ చేస్తోంది. సమంత నటించిన తాజా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' . ఈ నెల 8 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో అభిమానులతో చిట్ చాట్ చేసింది. పర్‌ఫెక్ట్ కమర్షియల్ సినిమాలను ఎందుకు చేయడం లేదని ఆస్ మీ ఎనీథింగ్ సెషన్‌లో ఓ అభిమాని సమంతను ప్రశ్నించాడు. దీనికి సామ్ స్పందిస్తూ.. తాను ఇక రొటీన్, రెగ్యులర్ డ్యాన్స్ కమర్షియల్ సినిమాలను చేయనని చెప్పింఇ. అంతేకాదు తాను ప్రస్తుతం ఎక్కువగా నటనకు ఆస్కారమున్న సరైన స్క్రిప్టులను ఎంపిక చేసుకునే దశలో ఉన్నానని చెప్పుకొచ్చింది. సో ఇకపై సమంత నుంచి రెగ్యులర్ సినిమాలు కాకుండా.. కొత్తదనంతో కూడిన పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెట్ సినిమాలకే సామ్ చేయబోతుందన్నమాట. రాజ్–డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్టులో కేకే మీనన్, సిమ్రన్, సోహం మజుందార్, శివంకిత్ పరిహార్, కశ్వీ మజుందార్, సాఖిబ్ సలీం, సికిందర్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిటడెల్‌ను రాజ్& డీకే D2R Films బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రాజ్&డీకే, సీతా మీనన్ కథనందించారు.

# టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు

**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు) :**



టీటీడీ పాలక మండలి 54వ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం వారంతా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో టీటీడే అధికారులు స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు.

## జగన్ సపోర్టుగా విజయమ్మ వీడియో రిలీజ్

### విభేదాలు ఉంటే కొడుకు కాకుండా పోతాడా..?

**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు) :**



వైఎస్ విజయమ్మ తన కుమారుడు, వైఎస్ జగన్‌ను సమర్థిస్తూ ఈసారి ఏకంగా వీడియోనే రిలీజ్ చేశారు. ఏపీలో రాజకీయాలు వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ వ్యవహారాలను బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వచ్చాయని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్‌ను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని మండిపడ్డారు. ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని తెలిపారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్‌తో డైరెక్ట్‌గా పోరాడాలని అన్నారు.

## మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురు

### 14 రోజుల రిమాండ్ పొడిడింపు

**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు) :**



బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉండవల్లిలో జరిగిన మరియమ్మ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, ఇదే కేసులో సోమవారంతో ఆయన రిమాండ్ ముగిసింది. దీంతో తుళ్లూరు పోలీసులు ఆయన్ను మంగళగిరి కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి మరో 14 రోజులకు రిమాండ్ పొడిగించారు. 2020 డిసెంబర్‌లో వెలగపూడిలో రెండు సామాజిక వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ అల్లర్లలో ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి చెందింది. మహిళ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ 78వ నిందితుడిగా ఉన్నారు.

## 10 ప్రధాన ఎజెండాలే లక్ష్యంగా కేబినెట్ భేటీ

**అమరావతి, నవంబర్ 6 ( వెలుతురు ):**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అంశాలు ప్రధాన ఎజెండాగా కేబినెట్ సమావేశం జరిగింది. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కొనసాగుతున్న, పూర్తి అయిన పనులకు సంబంధించి 2014–15 నుంచి 2018–19 సంవత్సరాలకు బిల్లులు చెల్లింపులకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఏపీ లాండ్ గ్రాబింగ్ ప్రొబిషన్ ముసాయిదా బిల్ 2024 ను ఏపీ లాండ్ గ్రాబింగ్ ఆక్ట్ 1982 స్థానంలో తీసుకురావడానికి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆక్ట్ 1984 ను సవరణ చేసి రిటైర్మెంట్ వయసును జ్యుడీషియల్ ఆఫీసర్‌లకు 60 నుండి 61 కి మార్పు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంది. ఇది 1.11.24 నుంచి అమలులోకి వచ్చింది. అలాగే ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లుకు 2024 కు కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారం లిక్కర్ ఆర్డినెన్స్ 2024లకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్‌గా నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడం ద్వారా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడ)ని పిఠాపురం హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలోని 92 గ్రామాలు, ఆరు మండలాలు, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి 8352.69 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లను నేరుగా కళాశాల బ్యాంక్ అకౌంట్లోకి పంపేలా మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధానం వల్ల కోర్సు ముగిసిన వెంటనే విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు జారీ అవుతాయని మంత్రిమండలి భావిస్తోంది. 2024 జూన్ 24 నుంచి 2024 అక్టోబర్ 23 వరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

## ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఓకే

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టడానికి నిబంధనలు అడ్డంకిగా ఉండడంతో రెవెన్యూ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో త్వరలో జరిగే శాసనసభలో పాత చట్టం రద్దు, కొత్త చట్టం రూపకల్పన చేయనున్నారు. ఇందులో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఈ పాలసీ తీసుకొచ్చారు. డ్రోన్ రంగంలో 40 వేల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యా సంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ఏపీ కేబినెట్ నిర్ణయించిందన్నారు. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్, డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లును అభివృద్ధి చేయబోతున్నట్లు వెల్లడించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్అండ్‌డీ ఫెసిలిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. 25 వేల మందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణ ఇస్తామన్నారు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ చట్ట సవరణ ముసాయిదాకు, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష్యాల సాధనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. జ్యుడిషియల్ అధికారుల ఉద్యోగ విరమణ వయసు 61కి పెంచుతూ ఆమోదం దక్కింది. 2024 నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా చట్ట సవరణ బిల్లుకు ఆమోదం ఇచ్చింది. అలాగే, ఏపీ రాజధాని ప్రాంత పరిధిని పునరుద్ధరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో సీఆర్డీఏ పరిధిని కుదించి అమరావతి ప్రాంతానికి పరిమితం చేయగా.. దాన్ని పునరుద్ధరించింది. సీఆర్డీఏ పరిధిని 8,352 చదరపు కిలోమీటర్లకు పెంచుతూ ఆమోద ముద్ర వేసింది. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, పల్నాడు జిల్లా 92 గ్రామాలు, బాపట్ల జిల్లా 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి వచ్చేలా కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 11 మండలాల్లోని 154 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి తెచ్చింది. కుప్పం, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కుప్పం డెవలప్‌మెంట్ అథారిటీ 4 మండలాలను, ఓ మున్సిపాలిటీని కవర్ చేస్తూ స్థాపించబడింది. ఎపి ఎక్సైజ్ సవరణ ఆర్డీనెన్స్ – 2024కు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అలాగే, ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. పీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1984 సవరణ – జ్యుడీషియల్ ఆఫీసర్ల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 61 ఏళ్లకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ సవరణ 2024 నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ డిస్బర్షల్ – 2024 – 25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ను విద్యార్థుల కళాశాల బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా జమ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీని ద్వారా విద్యార్థులకు త్వరగా సర్టిఫికెట్లు జారీకి మార్గం సుగమం అవుతుంది. అలాగే, 2014 – 15 నుంచి 2018 –19 మధ్య పూర్తైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి పనుల బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అటు, 2024, జూన్ 24 నుంచి అక్టోబర్ 23 వరకూ తీసుకున్న మంత్రివర్గ నిర్ణయాలపైనా రూపొందించిన నివేదికలపైనా చర్చ సాగింది. రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యా రంగం తదితర విషయాల్లో సీఎం అమాత్యులకు దిశానిర్దేశర చేశారు.

# ముంచుకొస్తున్న ఎరువుల కొరత

### ఇప్పటికే చేతులెత్తేసిన ఉత్తరప్రదేశ్

### మిగిలిన రాష్ట్రాల్లోనూ తగ్గిపోతున్న ఎరువుల నిల్వలు

**న్యూఢిల్లీ నవంబర్ 6 ( వెలుతురు) :**



దేశంలో పెట్రోలియం ఆధారిత ఎరువుల తయారీలో వాడే మూలకాల ధరలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావం ఎరువుల ఉత్పత్తి మీద పడే వీలుందని, పర్యావసనంగా రాష్ట్రాల్లో తీవ్రమైన ఎరువుల కొరత ఏర్పడనుందని వ్యవసాయ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే ఎరువుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించాల్సిన అవసరముందని ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ)కు చెందిన సీనియర్ ఆర్థికవేత్త నికొలస్ సిట్కో తెలిపారు. రాష్ట్రం వద్ద పది రోజులకు సరిపడా ఎరువులు మాత్రమే ఉన్నాయని ఉత్తరప్రదేశ్ వ్యవసాయ మంత్రి సూర్య ప్రతాప్ షాహీ ఇటీవలే బాంబు పేల్చారు. దేశంలో అత్యధికంగా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రాష్ట్రంలోనే ఎరువుల లభ్యత అలా ఉంటే ఇక మిగిలిన రాష్ట్రాల సంగతి చెప్పేదేముంది?

డిమాండ్–సరఫరాల మధ్య వ్యత్యాసం: శీతాకాలపు రబీ పంటగా గోధుమ వేసే దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ ఇప్పటికే వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. గోధుమ పంట ఎదుగుదలకు డీఏపీ, ఎన్‌పీకే వంటి ఎరువుల అవసరం ఎంతగానో ఉంటుంది. ప్రస్తుతం ఎరువులను ఏ మేరకు దిగుమతి చేసుకుంటున్నామో తెలిపే తాజా సమాచారం వ్యవసాయ శాఖ వద్ద లేదు. అయితే రసాయనాలు, ఎరువులపై ఏర్పడిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గత సంవత్సరం ఆగస్ట్‌లో ఉభయ సభల ముందు ఓ నివేదికను ఉంచింది. డిమాండ్, అవసరాలకు అనుగుణంగా దేశంలో ఎరువుల ఉత్పత్తి జరగడం లేదని అది ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణంగానే డిమాండ్, సరఫరాల మధ్య తలెత్తిన వ్యత్యాసాన్ని దిగుమతుల ద్వారా పూడ్చుకోవాల్సి వస్తోందని తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశీయంగా యూరియా అవసరాలలో 20 శాతం, డిఎపి అవసరాలలో 50–60 శాతం, ఎంఒపి అవసరాలలో పూర్తిగా వంద శాతం మేర దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

ఉత్పత్తిలో పెరుగుదల నామమాత్రమే: 2021–22లో దేశంలో ప్రధాన రసాయన ఎరువుల వినియోగం 579.67 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటి). ఇందులో యూరియా వినియోగం 341.73 ఎల్ఎంటి, డిఎపి వినియోగం 92.64 ఎల్ఎంటి, ఎంఒపి వినియోగం 23.93 ఎల్ఎంటి, ఎన్‌పికె వినియోగం 121.37 ఎల్ఎంటిగా ఉంది. ఆ సంవత్సరం ఎరువుల మొత్తం వినియోగం 629.83 ఎల్ఎంటి కాగా 435.95 ఎల్ఎంటి ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఫలితంగా 143.72 ఎల్ఎంటి కొరత ఏర్పడింది. ఎంఒపిని మన దేశంలో ఉత్పత్తి చేయడం లేదు. 2021–22లో మన దేశంలో 250.72 ఎల్ఎంటి యూరియా, 42.22 ఎల్ఎంటి డిఎపి, 89.67 ఎల్ఎంటి ఎన్‌పికె, 53.34 ఎల్ఎంటి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) ఉత్పత్తి జరిగింది. 2014–15లో 385.39 ఎల్ఎంటి ఉత్పత్తి జరగగా అప్పటి నుండి ఏడు సంవత్సరాలలో కేవలం 50 ఎల్ఎంటీ ఉత్పత్తి మాత్రమే పెరిగింది.

సబ్సిడీలు ఇలా: రైతులు అధికంగా వినియోగించే యూరియా విషయానికి వస్తే 2019–20లో 244.58 ఎల్ఎంటి ఉత్పత్తి జరగగా 336.96 ఎల్ఎంటిని వినియోగించారు. 2020–21లో దేశంలో 246.05 ఎల్ఎంటి ఉత్పత్తి జరగగా 350.51 ఎల్ఎంటిని వినియోగించారు. 2021–22లో 250.72 ఎల్ఎంటి ఉత్పత్తి జరగగా 341.72 ఎల్ఎంటిని వినియోగించారు. 2023–24 బడ్జెట్ అంచనాల కింద కేంద్రం రూ.1.79 లక్షల కోట్లను ఎరువుల సబ్సిడీగా కేటాయించింది. ఇందులో దేశీయ ఫాస్ఫరస్, పొటాషియం కోసం రూ.25,500 కోట్లు, దిగుమతి చేసుకున్న ఫాస్ఫరస్, పొటాషియం ఎరువుల కోసం రూ.18,500 కోట్లు కేటాయించారు. దేశీయ యూరియాకు రూ.1,04,053.20, దిగుమతి చేసుకున్న యూరియాకు రూ.31,000 కోట్ల సబ్సిడీని కేటాయించారు.

దిగుమతులపై ప్రభావం: ఉక్రెయిన్, గాజాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎరువుల మార్కెట్ స్థిరంగా ఉండే అవకాశాలు లేవని డాక్టర్ సిట్కో చెప్పారు. ప్రస్తుతానికి ఈ సంక్షోభ ప్రభావం చమురు ధరలపై మాత్రమే పడుతున్నప్పటికీ రాబోయే రోజులలో అది ఎరువుల వంటి ఉప ఉత్పత్తులపై పడే అవకాశమూ ఉంది. చైనా, రష్యా, సౌదీ అరేబియా, యుఎఇ, ఒమన్, ఇరాన్, ఈజిప్ట్ వంటి దేశాల నుండి ఎరువులను దిగుమతి చేసుకుంటున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న దుర్భర పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ఈ ప్రాంతం నుండి దిగుమతులపై ప్రభావం పడే అవకాశం ఉంది.

# ‘ఉపాధి హామీ’ ఊపిరి తీస్తున్న మోడీ ప్రభుత్వం

**న్యూఢిల్లీ నవంబర్ 6 ( వెలుతురు) :**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న వారి శాతం.. ఈ సంవత్సరం మొదటి అర్ధ భాగంలో 16.6 శాతం తగ్గింది. గత రెండేళ్లలో ఎనిమిది కోట్ల మంది ‘ఉపాధి హామీ’ నుండి తొలగించబడ్డారని ఈ చట్టం అమలుపై లిబ్ టెక్ ఇండియా, ఎన్.ఆర్.ఇ.జి.ఎ సంఘర్ష్ మోర్చా చేసిన సర్వే ప్రకటించింది. దేశాన్ని అగ్రభాగన నడుపుతున్నామని, 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారుస్తానని దేశ ప్రధాని ఒకవైపు చెబుతుంటే, గ్రామీణ పేదలకు సంవత్సరానికి కనీసం వంద రోజుల పనిని గ్యారంటీగా కల్పించాల్సిన ‘ఉపాధి హామీ’ దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారిందని ఈ నివేదక నిర్ధారించింది. 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేసిన సర్వే 14రాష్ట్రాల్లో గ్రామీణ ఉపాధి క్షీణించినట్లు తెలిపింది. ఈ పథకం కింద గత ఏడాది ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య పని చేసిన చురుకైన కార్మికుల సంఖ్య (యాక్టివ్ వర్కర్స్) ఈ సంవత్సరం అదే నెలలో 8 శాతం తగ్గింది. ఈ ఒక్క సంవత్సరమే దేశవ్యాప్తంగా 39లక్షల మంది ఉపాధి హామీ కార్మికులు పనులు కోల్పోయారు. ఇప్పటికే వ్యవసాయ సంక్షోభంతో కునారిల్లు తున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఈ పరిణామంతో మరింత సంక్షోభంలో కూరుకుపోతుంది. పేదలకు పని లేకపోవడం వల్ల వారి కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ముఖ్యంగా పౌష్టికాహారం పొందలేకపోవడంతో పాటు, విద్య, వైద్యానికి దూరమవుతారు. గ్రామాల్లోని కోట్ల మంది పేదలు దారిద్ర్యపు కోరల్లో చిక్కుకుంటారు. పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకాలు మందగించి, పట్టణ పరిశ్రమల్లో ఉత్పత్తి తగ్గుతుంది. అందులో పని చేస్తున్న అనేక మంది ఉపాధి అవకాశాలను కోల్పోయి అప్పటికే ఉన్న పాత నిరుద్యోగులతో కలుస్తారు. ఈ విష వలయం దేశాన్ని వికసిత్ భారత్ వైపు ఎలా తీసుకుపోతుంది?

దేశంలో కోట్ల మందిగా వున్న గ్రామీణ కూలీలకు ఉపాధి గ్యారంటీ కల్పించడం కోసం స్వాతంత్ర్యానంతరం వచ్చిన ఒకే ఒక్క పథకం ఎన్.ఆర్.ఇ.జి.ఎ. మన్‌మోహన్ సింగ్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వానికి నాడు వామపక్షాల మద్దతు అనివార్యంగా అవసరమైంది. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలంటే ఇతర రాజకీయ పార్టీల లాగా వామపక్షాలు వ్యక్తిగత కేసులు, ప్రయోజనాలు ఆశించవు కనుక గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధంగా అమలు చేయాల్సి వచ్చింది. 2005 ఆగస్టు 23న దేశ పార్లమెంట్ చారిత్రాత్మకమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీద పల్లి గ్రామంలో నాటి ప్రధాని మన్‌మోహన్ సింగ్ 2006 ఫిబ్రవరి 2న ప్రారంభించారు. ఈ పథకం అమలు కావడం వల్ల పేదల కడుపులోకి నాలుగు మెతుకులు పోవడంతో పాటు ఆత్మగౌరవంతో బేరసారాల శక్తి పెరిగింది. ఇది పాలకులకు, వారి వెనుక వున్న భూస్వామ్య, పెట్టుబడిదారులకు, వారికి అండగా వున్న అంతర్జాతీయ పెట్టుబడికి ఇష్టంలేదు. అందుకే సందర్భం లేకపోయినా ఈ పథకాన్ని విమర్శించే వారు గ్రామం నుండి ఢిల్లీ వరకు వుంటారు. వ్యవసాయ సమస్యలన్నింటికీ ఉపాధి హామీ పథకమే కారణమైనట్లు ప్రచారం చేసే కార్పొరేట్ మీడియా వుండనే వుంది. ఈ ప్రభావానికి చిన్న, పేద రైతులు, పట్టణాల్లోని దిగువ మధ్యతరగతి వారు గురవుతున్నారు. ఉపాధిని హక్కుగా కాపాడుకోవలసినవారే అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంటారు. ఇది పాలకుల కుట్రలో భాగం.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు (లేదా బ్లాక్‌లు), 2,69,121 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ చట్టం అమలవుతుంది. ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 12 కోట్ల 88 లక్షల మంది రూ.74,274 కోట్లను కూలీ రూపంలో పొందారు. ఇందులో క్రమంగా యంత్రాల వాటా పెరిగింది. మన రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో 661 మండలాలు, 13,285 గ్రామ పంచాయితీలు, 47,115 నివాస ప్రాంతాల్లో ఈ పథకం అమలవుతుంది. 1,03,55,184 మంది కూలీలు ఈ చట్టం ద్వారా పనికి అర్హులు. ఉపాధి పనుల ద్వారా పొందిన వేతనాల్లో ఎక్కువ భాగం పని చేసిన గ్రామాల్లోనే రోజువారి కుటుంబ అవసరాలు, సామాజిక కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తారు. ఆ మేరకు గ్రామంల్లో డబ్బుల చెలామణి పెరిగింది. అన్నిటికంటే ముఖ్యంగా కూలీల్లో బేరమాడే శక్తి కొంత పెరిగింది. గ్రామాల్లో కొంత సామాజిక చైతన్యం పెరగడానికి ఇది తోడ్పడింది. మత రాజకీయాల చాటున కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వానికి ఈ పథకం నిధులపై కన్ను పడింది. గత పది సంవత్సరాల్లో క్రమంగా నిధులను తగ్గిస్తూ వచ్చింది. 2023 బడ్జెట్‌లో ఈ పథకానికి 33 శాతం నిధులు తగ్గించివేసింది. బడ్జెట్‌లో కేటాయింపులకు ఆచరణలో ఖర్చు చేసే దానికి చాలా వ్యత్యాసం వుంది.

డిఎంకె ఎంపీ కనిమొళి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ ఉపాధి హామీ చట్టం పని దినాల సంఖ్యను 100 నుండి 150 రోజులకు పెంచాలని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దాని గురించి ‘హిందూ బంధువుల’మని చెప్పుకునే బిజెపి నేతలు మాట్లాడడంలేదు. సంవత్సరంలో కచ్చితంగా వంద రోజుల పని కల్పించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కూలీల కుటుంబాల్లో కేవలం 7.5 శాతం మందికి మాత్రమే వంద రోజుల పని దొరికింది. ఆధార్ బేస్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎ.బి.పి.ఎస్) ద్వారా కూలీల వరుస హాజరును గుర్తించడం, వేతనాలను బ్యాంకుకు అనుసంధానం చేయడాన్ని 2017లో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2024 జనవరి 1 నుండి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వేతనాల చెల్లింపు కోసం ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసింది. పని చేసిన తర్వాత నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడం లాంటి అనేక పద్ధతుల ద్వారా ఉపాధి పనికి వెళ్లాలనే ఉత్సాహాన్ని కూలీలలో తగ్గించివేసింది. బిజెపి పాలిత అస్సాంలో 59.2 శాతం మంది ఉపాధి కూలీలు మాత్రమే ఆధార్‌తో అనుసంధానించబడితే %ా %వామపక్ష ప్రభుత్వం ఉన్న కేరళలో నూరు శాతం మంది కూలీలు అనుసంధానమయ్యారని లిబ్‌టెక్ ఇండియా మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎ సంఘర్ష్ మోర్చా నివేదిక బయటపెట్టింది. అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి అపర దేశభక్తునిగా, హిందూ మత పరిరక్షకుడిగా తనను తాను కీర్తించుకుంటుంటాడు. ఉపాధి కూలీలకు ఆధార్ కూడా అనుసంధానం చేయలేని ఈయన ఎవరి భక్తుడో అర్థమవుతూనే వుంది.

ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఉపాధి చట్టం కింద పని చేసిన కూలీలకు రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. రోజూ పని చేస్తే తప్ప పూట గడవని కూలీలకు ఆరేడు నెలలుగా బిల్లులు ఎందుకు బకాయి వుంటున్నాయి? దీని వెనుక పాలక వర్గాల దుష్ట పన్నాగం వుంది. కూలీలకు సకాలంలో డబ్బులు అందకపోతే అనివార్యంగా ఈ పని నుండి తప్పుకుంటారు. పని దినాలు కల్పించాలనే డిమాండ్ చేయడం తగ్గిపోతుంది. తిరిగి మరలా గ్రామీణ వేతన దోపిడికి గురికావలసి వస్తుంది. ఎన్నికల ముందు అనేక పథకాలు ప్రకటించి గద్దెనెక్కే పాలకులు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకపోవడం వెనుక గ్రామీణ ప్రాంతాల నుండి పేదలను తరిమివేసే కుట్ర లేదని భావించగలమా! ఈ కూలీలు ఇతర రాష్ట్రాల వ్యవసాయ పనులకు, మహా నగరాలకు పెద్ద ఎత్తున వలస వెళితే తప్ప అక్కడ చౌకగా శ్రమను అమ్ముకునే కార్మికులు దొరకరు. రాష్ట్రంలోని నేతలకు, మీడియాకు తిరుపతి లడ్డు మీద, కుటుంబ వ్యక్తిగత ఆస్తుల మీద వున్న శ్రద్ధలో ఒకటో వంతైనా కోట్ల మంది వ్యవసాయ కూలీల మీద పెట్టడంలేదు.

మా దేశంలో, రాష్ట్రంలో అన్నీ రాయితీలు ఇస్తాం పరిశ్రమలు పెట్టండి మహాప్రభో అని దేశ ప్రధాని నుండి రాష్ట్ర మంత్రుల వరకు దేశదేశాలు తిరుగుతున్నా పరిశ్రమలు ఎందుకు రావడంలేదు? ప్రజల కొనుగోలు శక్తి వుంటే ఎవరూ అడక్కపోయినా పెట్టుబడిదారులు వస్తారు, పరిశ్రమలు పెడతారు. కొనుగోలు శక్తి పెరగాలంటే గ్రామాల్లో ఉపాధి, పట్టణాల్లో ఉద్యోగాలు కల్పించాలి. ఆ రెండింటిని ధ్వంసం చేసే కార్పొరేట్ విధానాలు అనుసరిస్తూ పారిశ్రామికాభివృద్ధి సాధిస్తామని చెప్పే మాటలు కోటలు దాటతాయి కానీ కాలు గడప దాటదు. ప్రభుత్వ రంగం ద్వారానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి, తగ్గుతున్న కొనుగోలు శక్తికి ఇది మాత్రమే విరుగుడు. అందుకు పాలకుల విధానాలే ఆటంకం. గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కావాలని, ఉద్యోగం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పాలకులను నిలదీయాలి. అందుకు అడ్డుగా నిలుస్తున్న మతతత్వ రాజకీయాలను ద్వేషించాలి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com